జనరాజకీయం కోసం ...

₹ 10/-

# లోక్‌సత్తా టైమ్స్

సంపుటి - 4 సంచిక - 10

పక్షపత్రిక

జూన్1-15, 2013










## ప్రజలు కళ్లు తెరిస్తేనే పురాలకు వెలుగు

### పంచాయతీలు-మునిసిపాలిటీల సమాచార సంచిక





జన రాజకీయం కోసం...

లోక్‌సత్తా టైమ్స్

పక్షపత్రిక జూన్1-15, 2013

సంపుటి - 4 సంచిక - 10

## లోపలి పేజీల్లో...

ప్రజలు కళ్లు తెరిస్తేనే పురాలకు వెలుగు ....5

మున్సిపాలిటీలకు దఖలు పర్చాల్సిన విధులు
మున్సిపాలిటీలలో సిటిజన్ ఛార్టర్ ....8

మునిసిపల్ కార్పొరేషన్ల ఆదాయ వ్యయాలు-
2009-10 ....9

పంచాయితీలలో సుపరిపాలన ....14

పంచాయితీలకు దఖలు పర్చాల్సిన విధులు
పంచాయితీల్లో సిటిజన్స్ ఛార్టర్ ....21

గ్రామ పంచాయితీ విధులు ....22

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అమలవుతున్న
పథకాలు/ప్రాజెక్టులు ....24

మండలాలు, జిల్లా పరిషత్‌ల ఆదాయ వ్యయాలు-
2008-09 ....27

గ్రామ పంచాయతీల ఆదాయ వ్యయాలు-
2008-09 ....28

పంచాయితీలు - పదవుల రిజర్వేషన్లు ....29

జిల్లాలలో కార్యక్రమాలు ....32

సంపాదకవర్గం

డా॥ జయప్రకాష్ నారాయణ్
ప్రధాన సంపాదకులు

డి.వి.వి.యస్. వర్మ
సంపాదకులు

సంపాదక వర్గం

జి. రాజారెడ్డి
బండారు రామ్మోహన్‌రావు
కొంగర గంగాధరరావు
కె.వి. కుటుంబరావు
సి.హెచ్.ఎస్. మాధవరావు

బుక్ & కవర్ డిజైన్ : సునీత ఆరిమిల్లి
ఫొటోలు : ఎన్. సంజీవ్ కుమార్

# మహానాడు షరా మామూలే..!

## సంపాదకీయం

ఆంధ్రప్రదేశ్ చారిత్రక సంధిదశలో ఉన్న ప్రస్తుత తరుణంలో ఆ సంక్షోభాన్ని పరిష్కరించేందుకు పాత తప్పిదాల్ని దిద్దుకుని నూతన విధానాలను ప్రతిపాదించే ప్రయత్నమేదీ మహానాడులో తెలుగుదేశం పార్టీ చేయలేకపోయింది.

కాంగ్రెస్, వైకాపాల తరహాలోనే తమ పాతవిధానాలనే కొత్తగా చెప్పేందుకు తెదేపా అధ్యక్షుడు చంద్రబాబునాయుడు ప్రయత్నించారు.

వ్యవసాయరంగంలో రైతులకు స్వేచ్ఛామార్కెట్ ద్వారా లాభాలనార్జించే విధానాల గురించి చెప్పకుండా, సంక్షోభాన్ని ఏమాత్రం పరిష్కరించలేదని ఇప్పటికే రెండుసార్లు రుజువైన రుణమాఫీ చిట్కానే మళ్లీ తెదేపా మహానాడులో కీలక తీర్మానంగా ప్రవేశపెట్టింది. అలాగే కొంతమంది సంపన్న బీసీలకు (వెనకబడిన వర్గాలకు) ఎన్నికలలో టికెట్లు ఇచ్చే డిక్లరేషన్ చేసింది తప్ప, సామాన్య బీసీల లక్షలాది బిడ్డలకు ఎదిగే అవకాశాలు అందించటం కోసం నాణ్యమైన విద్య, నైపుణ్యాలు, వివక్షను తొలగించే రిజర్వేషన్ విధానం గురించి తెలుగుదేశం మహానాడు చర్చించలేదు.

రాజకీయ అవసరాల రీత్యా మళ్లీ పెద్దఎత్తున పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీ రామారావు జపం చేసినా, ఎన్టీఆర్ ఆశయమైన అధికార వికేంద్రీకరణ గురించి మాత్రం తెదేపా మహానాడులో పట్టించుకోలేదు. స్థానిక ప్రభుత్వాలకు అధికారాల్ని, నేరుగా నిధుల్ని బదిలీ చేయాలన్న తీర్మానమేదీ చేయలేదు.

యువత రేసులో చంద్రబాబు తన తనయుడ్ని తెర ముందుకు తెస్తే, అదే బాటలో ఆ పార్టీ నాయకులు తమ వారసులుగా పిల్లల్ని రంగంలోకి తెచ్చారు. వారే మహానాడులో హల్‌చల్ చేశారు. యువతకు ఎన్నికలలో 33శాతం టికెట్లు ఇస్తామంటున్న తెదేపా... అంతరంగం ఏమిటో దీనితో తేటతెల్లమయింది.

ప్రయివేటు వ్యక్తుల చేతుల్లో ఉన్న మద్యం విధానాన్ని మార్చి ప్రభుత్వమే నిర్వహించేలా చేస్తామని ప్రకటించకుండా, కేవలం బెల్టుషాపుల్ని రద్దుచేస్తామని మహానాడులో తీర్మానం చేయటం గతంలో మద్యనిషేధం విషయంలో తెదేపా ప్రభుత్వం చేసినట్టు మరోమారు ప్రజల్ని మోసం చేయటం మాత్రమే.

అవినీతి నిర్మూలనపై చేసిన ప్రకటనను స్వాగతిస్తున్నాం. అయితే తెదేపా ప్రకటన ఇంకా ఆకాంక్షలాగే ఉంది తప్ప, అవినీతి అంతానికి నిర్దిష్ట విధాన చర్యలు వేటి గురించి అందులో ప్రస్తావన లేదు. లోక్‌పాల్‌లో భాగంగానే రాష్ట్రంలో బలమైన లోకాయుక్త వచ్చే అవకాశానికి వ్యతిరేకంగా గతంలో ఓటు వేసిన తెదేపా, ఇప్పటికీ ఆ తప్పును దిద్దుకునే ప్రయత్నం చేయటంలేదు.

జాతీయస్థాయిలో ప్రత్యామ్నాయం కోసం చక్రం తిప్పుతామని చంద్రబాబు మహానాడు వేదిక మీద చెప్పారు. అసలు రాష్ట్రంలోనే చక్రం తిప్పగల ప్రత్యామ్నాయ రాజకీయం తెదేపా వద్ద కరవైందని మహానాడు మరోమారు రుజువు చేసింది. ఓట్లు, సీటు పరంగా పెద్ద పార్టీలైన కాంగ్రెస్, తెదేపా, వైకాపా, తెరాస ఒకే తరహా విధానాలను చెబుతుండటం, ఒకే నేతలు ఆ పార్టీల మధ్య అటూ ఇటూ మారుతూ పోటీచేస్తుండటంతో వచ్చే ఎన్నికల తర్వాత రాష్ట్రంలో కూడా సంకీర్ణ ప్రభుత్వం వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయన్నారు. తెలుగుదేశం పార్టీ ఇప్పటికైనా ఆత్మవంచనను వీడి రాష్ట్రాన్ని రాజకీయ సంక్షోభం నుంచి గట్టెక్కించగల అర్థవంతమైన ప్రత్యామ్నాయ రాజకీయ విధానాలతో ముందుకు రావాలి. ◆



"నేను నా ప్రజలకి దగ్గరవ్వాలి. సగటు మనిషిలాగా బతికి, వాళ్ళు తినేదే తింటాను." అని వెళ్ళి రెండు రోజులన్నా గడపలేదు డాక్టరుగారూ!"

# కార్టూన్ కార్నర్

## రచనలు పంపండి

'లోక్‌సత్తా టైమ్స్' పత్రికలో ప్రచురణ కోసం వ్యాసాలు, గేయాలు, కార్టూన్‌లు, ఉత్తరాలు ఈ కింది చిరునామాకు పంపండి.

**ఎడిటర్, లోక్‌సత్తా టైమ్స్,**

*8-2-674బి/2/9, ప్లాట్ నం : 93*
*హ్యాపీ వ్యాలి, రోడ్ నం. 13ఎ,*
*బంజారాహిల్స్, హైదరాబాద్ - 500 034*

*ఫోన్ నంబర్లు :*
***040- 23311817, 23311819, 23311820, 23312829***
*ఫ్యాక్స్ :* ***040-23310612***
accountsdept@loksatta.org
loksattatimeslsp@gmail.com

## చందా వివరాలు

*జన రాజకీయ వాణి 'లోక్‌సత్తా టైమ్స్' పత్రిక చందాదారులుగా చేరండి... చేర్పించండి. సంప్రదించవలసిన ఫోన్ నం:* **040-23311817**

*విడి ప్రతి : రు. 10 ,*
*ఏడాది చందా : రు. 200*
*మూడేళ్ళ చందా : రు. 500*

*చందా రుసుమును "లోక్‌సత్తా టైమ్స్" ఎకౌంట్ నం: 62007167836 ఎస్.బి.హెచ్., పంజాగుట్ట బ్రాంచ్, హైదరాబాద్ పేరిట ఆన్‌లైన్ క్రెడిట్ చేసి వివరాలను ఇ-మెయిల్ చెయ్యవచ్చు.*

## లోక్‌సత్తా ప్రకటన రేట్లు

| | బ్లాక్ & వైట్, | మల్టీకలర్ |
|---|---|---|
| సగం పేజీ | ₹ 2,500 | |
| పూర్తి పేజీ | ₹ 5,000 | ₹ 10,000 |
| సెంటర్ స్ప్రెడ్ | ₹ 10,000 | ₹ 20,000 |
| బ్యాక్‌పేజి | - | ₹ 20,000 |
| ఫ్రంట్ ఇన్‌సైడ్ | - | ₹ 15,000 |
| బ్యాక్ ఇన్‌సైడ్ | - | ₹ 15,000 |

- ప్రకటన రుసుము Loksatta Times పేరిట హైదరాబాద్‌లో చెల్లుబాటు అయ్యే విధంగా చెక్/డిడి రూపంలో పంపగలరు.

# ప్రజలు కళ్లు తెరిస్తేనే పురాలకు వెలుగు

- డా॥ జయప్రకాష్ నారాయణ్

***....రోడ్లు, నీటి సరఫరా, మురుగునీటి పారుదల, పారిశుద్ధ్యం, వీధి దీపాల నిర్వహణ, పోలీసు, ట్రాఫిక్, విద్య, ఆరోగ్యం వంటి విషయాలపై సరైన నిర్ణయాలు తీసుకోవాలంటే - సమర్థత, చిత్తశుద్ధి, విశ్వసనీయత కలిగినవారే మునిసిపాలిటీలకు ఎన్నిక కావలసి ఉంటుందని ప్రజలు గ్రహించాలి. అలా జరగనంతకాలం ప్రజల దృష్టిలో అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలకు, స్థానిక ఎన్నికలకు పెద్ద తేడా ఉండదు.***

ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ ఎన్నికలు మన స్థానిక ఎన్నికల చరిత్రలో ఎన్నడూలేనంత వాడి – వేడిగా, పోటాపోటీగా జరగబోతున్నాయి. ఈ ఎన్నికల సందర్భంగా నాయకులు అత్యంత అనుచితమైన భాషను ఉపయోగిస్తున్నారు. హింసోద్రేకాలు రెచ్చగొడుతున్నారు ఇది శోచనీయమైన పరిణామం. ఇలా చేయడం తగని పని. ప్రత్యేకించి స్థానిక ప్రభుత్వాలకు జరుగుతున్న ఎన్నికల్లో ఇలాంటి వైఖరి ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదు. ఎందుకంటే – ఈ ఎన్నికలో సిద్ధాంతాల ప్రాతిపదికన పోటీ జరగదు. ప్రజలకు ఎవరు ఎంతవరకూ మేలు చేయగలరన్నదే ప్రధానాంశంగా ఉంటుంది. ఈ ఎన్నికల్లో వ్యయాలు చుక్కల్ని తాకుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. అభ్యర్థులు, పార్టీల ఖర్చు రూ.400 కోట్లదాకా ఉండవచ్చునన్న అంచనాలు వెలువడుతున్నాయి. హైదరాబాద్ నగరంలోనూ, దాని చుట్టపక్కల మునిసిపాలిటీల్లోనూ ఎన్నికలు జరగకపోయినా, ఒక్కో ఓటుకు 800 నుంచి 1000 రూపాయల వరకూ వ్యయం కావడం గమనార్హం. ఇప్పటికే పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలను భ్రష్టుపట్టిస్తున్న కేంద్రీకృత, అవినీతిమయ విష సంస్కృతి ఇప్పుడు స్థానిక ఎన్నికల్లోనూ చొరబడిందనడానికి ఇది స్పష్టమైన సంకేతం. ప్రజాస్వామ్యానికి, సుపరిపాలనకు వెన్నుదన్నుగా నిలిచేవారు స్థానిక ప్రభుత్వాల సాధికారికతను సమర్థించడానికి మూడు కారణాలు ఉన్నాయి.

మొదటి కారణం: స్థానిక ప్రభుత్వాల్లో మాత్రమే ప్రజలు తమ ఓటు విలువను క్రమేపీ అవగతం చేసుకోగలుగుతారు. తమకు ఏది మంచో, ఏది చెడో గుర్తించగలుగుతారు. ఈ ఎన్నికల్లో డబ్బుకు అంతగా ప్రాధాన్యం ఉండదు. ప్రజాజీవితాలకు సంబంధించిన అంశాలు స్థానిక ప్రభుత్వాల అధీనంలో ఉంటేనే ఈ మెరుగుదల సాధ్యపడుతుంది. తమ బతుకులను ప్రభావితం చేసే అంశాలపై, అంటే – రోడ్లు, నీటి సరఫరా, మురుగునీటి పారుదల, పారిశుద్ధ్యం, వీధి దీపాల నిర్వహణ, పోలీసు, ట్రాఫిక్, విద్య, ఆరోగ్యం వంటి విషయాలపై సరైన నిర్ణయాలు తీసుకోవాలంటే – సమర్థత, చిత్తశుద్ధి, విశ్వసనీయత కలిగినవారే మునిసిపాలిటీలకు ఎన్నిక కావలసి ఉంటుందని ప్రజలు గ్రహించాలి. అలా జరగనంతకాలం ప్రజల దృష్టిలో అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలకు, స్థానిక ఎన్నికలకు పెద్ద తేడా ఉండదు. ఎప్పటిలాగే డబ్బు, మద్యం, కులం, భావావేశాల వంటి అంశాల ప్రాతపదికనే వారు ఓట్లు వేస్తారు. స్థానిక సంస్థలకు తగినన్ని అధికారాలు, వనరులు బదిలీ చేస్తేనే వారిలో మార్పు వస్తుంది. స్థానిక ఎన్నికల్లో – ఇతర ప్రలోభాలకన్నా ఓటే విలువైనదని క్రమంగా వారు గ్రహిస్తారు. రెండో కారణం: పాలన సంస్థ వారు తమ నుంచి పన్నులు వసూలు చేయటమే కాదు, ఆ డబ్బుతో పౌర సదుపాయాలను, సేవలను కూడా మెరుగుపరుస్తున్నారని స్పష్టమైతేనే ప్రజలు మరింతగా పన్నుల చెల్లించడానికి సిద్ధపడతారు; మునిసిపాలిటీలకు మరిన్ని అధికారాలు ఉంటేనే – అవి తమ సేవా సామర్థ్యాన్ని నిరూపించుకోగలుగుతారు. చివరి కారణం : మన పాలన యంత్రాంగంలో అధికారానికి, జవాబుదారీతనానికి లంకె పూర్తిగా తెగిపోయింది. కీలక స్థానాల్లో ఉన్నవారు ఇతరులపై నిందలు మోపడం మామూలైపోయింది. ప్రతి ఒక్కరూ బాధ్యతల నుంచి తప్పించుకునేవారే. దాంతో జవాబుదారీ వహించేదెవరో తెలియక ప్రజలు నిస్సహాయులైపోతున్నారు. అసలు “ప్రభుత్వం” అంటే ఎవరో, ఏమిటో తెలియని పరిస్థితి ఏర్పడిందంటే అతిశయోక్తి లేదు.

## జంషెడ్‌పూర్ ఆదర్శం

మన నగరాల్లో ప్రజల వార్షిక తలసరి వ్యయం వెయ్యి రూపాయలకుపైనే. కొన్ని సందర్భాల్లో అది పదిహేను వందల రూపాయలు దాటిపోతుంది. అయినా, పరిస్థితులు ఘోరంగా

ఉన్నాయి. ఇదే ఖర్చుతో పట్టణ పేదలకు బ్రహ్మండమైన సేవలు, సదుపాయాలు కల్పించవచ్చు. ఉదాహరణకు జమ్‌షెడ్‌పూర్ నగరాన్నే తీసుకొందాం. ఈ నగరం జార్ఖండ్ రాష్ట్రంలో ఉంది. జార్ఖండ్ ఎంతో వెనకబడిన రాష్ట్రం, హింసకు ఆలవాలం. సుపరిపాలనకు సుదూరం. ఇలాంటి రాష్ట్రంలో ఉన్న జెమ్‌షెడ్‌పూర్ ఎంతో విశిష్టమైన నగరంగా పేరొందింది. ఈ నగరంలో కుళాయిల నుంచి నేరుగా రక్షిత నీటిని పట్టవచ్చు. ఇలా కుళాయిల ద్వారా రక్షిత తాగునీటిని సరఫరా చేస్తున్న నగరం భారతదేశంలో ఇదొక్కటే. ఫిర్యాదులను స్వీకరించడానికి ఈ నగరంలో ఒక కాల్‌సెంటర్ ఉంది. అది రోజుకు ఇరవైనాలుగు గంటలూ పనిచేస్తుంది. ఫిర్యాదులను సంబంధిత సేవాసంస్థలకు అది అందజేస్తుంది. సమస్యలు వెంటనే పరిష్కారమైపోతాయి. జెమ్‌షెడ్‌పూర్‌లోనే ఇదంతా చేస్తున్నపుడు, తలసరి వ్యయం అధికంగా కలిగిన ఇతర నగరాల్లో ఎందుకు చేయలేరు? అయితే అందుకోసం రాజకీయ సంకల్పం, శ్రద్ధాసక్తులు, ప్రజా సమస్యలు పరిష్కారంపై చిత్తశుద్ధి అవసరం. మన పట్టణాలు, నగరాల్లో ప్రతినిధులుగా ఎవరు ఎన్నిక అవుతారన్నదొక్కటే ఈ మునిసిపల్ ఎన్నికల ముందున్న ముఖ్యాంశం కాదు. వేగంగా విస్తరిస్తున్న పట్టణ ప్రాంతాల్లో ప్రజల జీవన ప్రమాణాలను ఏ విధంగా మెరుగుపరుస్తారన్నదే కీలక విషయం. మన నగరాల్లో తక్కువ వ్యయంలో ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచేందుకు మూడు సులభమైన, సమర్థమైన మార్గాలు ఉన్నాయి. గ్రామాల్లోను, పట్టణాల్లోను ప్రజాసమస్యల పరిష్కారం పట్ల చిత్తశుద్ధి, అంకితభావం మన పార్టీలకు, ప్రభుత్వాలకు లేదు. అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచడానికి, తద్వారా మన పట్టణాల్లో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా చూడటానికి ఈ మూడు అంశాలపై మన యువకులు, మధ్యతరగతికి చెందిన విద్యావంతులు దృష్టి సారించాలి. మొదట- పాఠశాలలు, వైద్యం వంటి సదుపాయాలు పేదలకు అందుబాటులో ఉన్నాయో లేదో సర్వే చేయాలి. దాంతోపాటు, పౌర సదుపాయాలు ఏమేమి ఉన్నాయో, ఎదురవుతున్న సమస్యలేమిటో గుర్తించాలి. ఒక్కో పట్టణానికి ఒక్కో విధమైన సమస్యలు ఉంటాయి. స్థానికంగానే వాటికి పరిష్కారాలేమిటో గుర్తించాలి. ప్రతి మున్సిపాలిటీకి 'సిటిజెన్స్ మేనిఫెస్టో' ను రూపొందించాలి. ఎన్నికైన మునిసిపల్ కౌన్సిల్‌కు ప్రతినిధులకు తదుపరి అయిదేళ్లపాటు అది మార్గదర్శకంగా ఉపయోగపడాలి. ఎన్నికలయ్యాక రాష్ట్ర ప్రభుత్వం, మునిసిపల్ కౌన్సిళ్లు తాత్కాలిక, స్వల్పకాలిక, అసమర్థ చర్యలు చేపట్టే బదులు, ఈ లక్ష్యాలపై దృష్టి సారించేలా ప్రజలు ఒత్తిడి తేవాలి. ప్రముఖులతో కూడుకున్న పౌరవేదిక ఏటా రెండుసార్లు మునిసిపల్ కౌన్సిల్‌లో సమావేశం జరిపి, ఈ లక్ష్యాల గురించి మాట్లాడాలి.

రెండో అంశానికి వస్తే – ప్రజలు ప్రతి చిన్న విషయానికి మునిసిపల్ ఛైర్మన్‌నో, కమిషనర్‌నో ఆశ్రయించాల్సి వస్తోంది. స్థానికంగానే పరిష్కరించుకోగలిగిన స్వల్ప విషయాలను తమమీద వేసుకొని మునిసిపాలిటీలు పని బరువుతో కుంగిపోతున్నాయి. మొత్తం పట్టణాన్ని, లేదా నగరాన్ని ప్రభావితం చేస్తున్న పెద్ద పెద్ద సమస్యలను పరిష్కరించేందుకు సమయం కానీ, శక్తి కానీ వాటికి చాలడం లేదు. చిన్న సమస్యలు కూడా ఎంతకాలమైనా పరిష్కారం కాకపోవడం, ఎవరికీ జవాబుదారీ లేకపోవడంతో ప్రజలు తీవ్ర అసంతృప్తికీ లోనవుతున్నారు.

ఈ సమస్య పరిష్కారానికి ఒక సులువైన మార్గం ఉంది. ప్రతి మునిసిపాలిటీలో వార్డు కమిటీలను ఏర్పాటు చేయాలి. ఎన్నికైన కౌన్సిలరు దానికి ఛైర్మన్‌గా ఉండాలి. సర్వప్రతినిధి సభలో ఓటర్లు చేతులెత్తడం ద్వారా ఒక్కో పోలింగ్ స్టేషన్ నుంచి ఒక్కో సభ్యుణ్ని ఆ కమిటీకి ఎన్నుకోవాలి. సులభంగా పరిష్కరించగలిగిన స్థానిక సమస్యలన్నింటినీ ఆ కమిటీకి అప్పగించాలి. వసూలు చేసే ఇంటిపన్నుల్లో వార్డు కమిటీలకు వాటా ఇవ్వాలి. ఆ డబ్బుతో స్థానిక పరిస్థితులను మెరుగుపరచడానికి వీలు కలుగుతుంది. పేదలు అధికంగా ఉండే ప్రాంతాల్లోని వార్డు కమిటీలకు స్థానిక పన్నులన్నీ ఇచ్చేయాలి. మిగతా చోట్ల, ఆయా ప్రాంతాల స్థితిగతులను బట్టి 50 శాతం లేదా 25 శాతం పన్ను వాటికి ఇవ్వాలి. స్థానిక సేవలు, సదుపాయాలతో సంబంధమున్న మునిసిపల్ సిబ్బందిని వార్డు కమిటీ నియంత్రణలో ఉంచాలి. దానివల్ల మునిసిపాలిటీపై భారం తగ్గుతుంది. సేవల నాణ్యతా గణనీయంగా పెరుగుతుంది.

చివరి అంశానికి వస్తే – స్థానిక ప్రభుత్వాలు కూడా కేంద్రీకృత ప్రభుత్వాల మాదిరే అవినీతిమయమైనవి, అసమర్థమైనవి కావచ్చు. ఎన్నికల్లో పెద్దయెత్తున డబ్బును, మద్యాన్ని వాడటం, పైస్థాయి రాజకీయాల్లో మాదిరే భ్రష్ట విధానాలను అనుసరించడం, ఎందుకూ పనికిరాని వారిని ఆయా పార్టీలు తమ అభ్యర్థులుగా ఎంపిక చేయడం వల్ల స్థానిక

పరిపాలన తప్పుదోవపడుతుంది. అధికార దుర్వినియోగానికి ఆస్కారం ఏర్పడుతుంది. ఈ దృష్ట్యా – స్థానికంగా జవాబుదారీతనాన్ని కట్టుదిట్టంగా అమలుచేయాలి. సమాచార హక్కు చట్టం వచ్చే నెల 12 నుంచి అమలులోకి రాబోతోంది. అవినీతిపై పోరాటానికి శక్తిమంతమైన ఆయుధంగా దానిని ఎలా ఉపయోగించుకోవాలో ప్రజలు నేర్చుకోవాలి. మామూలు సేవలు అందజేయటంలో కూడా జాప్యం చేస్తే రోజుకు 50 రూపాయలు జరిమానా విధించడానికి వీలు కల్పిస్తున్న సిటిజెన్ ఛార్టర్లు – ఇప్పటికీ మునిసిపాలిటీల్లో అమలులో ఉన్నాయి. ఇలాంటి నిబంధనలు కచ్చితంగా, కట్టుదిట్టంగా అమలు జరిగేలా ప్రజలు ఒత్తిడి తేవాలి. సిటిజెన్ ఛార్టర్లు వంటివాటిని అన్ని మునిసిపాలిటీలకు, పంచాయతీ సర్వీసులకు వర్తింపజేయాలి. స్థానిక ప్రభుత్వాల పనితీరును పర్యవేక్షించి, అవినీతిపరులైన అధికారులను, ప్రజాప్రతినిధులను శిక్షించడానికి, సేవా వ్యవస్థను మెరుగుపరచడానికి, పౌరుల సమస్యలు సత్వరం పరిష్కారమయ్యేలా చూడటానికి ప్రతి జిల్లాలో స్వతంత్ర అంబుడ్స్‌మన్‌ను నియమించాలి.

ప్రభుత్వానికి స్థిరసంకల్పం ఉండాలిగానీ, ప్రజల ఆశలు, ఆకాంక్షల మేరకు స్థానిక ప్రభుత్వాలను రూపొందించేందుకు ఎన్నైనా చేయవచ్చు. కానీ మనం కేవలం ప్రభుత్వ సుహృద్భావం, సదాశయాల మీద మాత్రమే ఆధారపడలేం. ప్రజలూ క్రియాశీల పాత్ర పోషించాలి. మునిసిపల్ వ్యవస్థ పనితీరు గురించి క్షుణ్ణంగా తెలుసుకోవాలి. పూర్తిగా అవగాహన చేసుకోవాలి. సేవలు, సదుపాయాల మెరుగుదలకు ఉమ్మడిగా కృషిచేయాలి. సదాలోచనలు కలిగినవారంతా ముందుకు రావాలి. యువతరానికి క్రియాశీల భూమిక కల్పించాలి. మన పట్టణాలు, నగరాల భవిష్యత్తు ప్రజల చేతుల్లో సురక్షితంగా ఉండేలా చూడాలి.

**భవిష్యత్‌భారతం సెప్టెంబర్ 19, 2005**


# లోక్‌సత్తా టైమ్స్

## విద్యారంగం పై ప్రత్యేక సంచిక

## 2013, జూన్ 16 -30

**2013, జూన్ 16-30 లోక్‌సత్తా టైమ్స్‌ను విద్యారంగంపై ప్రత్యేక సంచికగా రూపొందిస్తున్నాము. విద్యారంగంపై ఒక సమగ్రమైన అవగాహన కల్పించేందుకు సమగ్రమైన సమాచారంతో ఈ సంచిక వెలువడుతుంది. ఈ ప్రత్యేక సంచికకు జూన్ 5 తేదీలోగా రాష్ట్రంలోని విద్యా సంస్థలు ప్రకటనలు ఇచ్చి సహకరించాల్సిందిగా అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాం.**

### విద్యారంగంపై లోక్‌సత్తాటైమ్స్ ప్రత్యేక సంచిక

### *ప్రకటన రేట్లు*

| | బ్లాక్ & వైట్, | మల్టీకలర్ |
|---|---|---|
| పూర్తి పేజీ | ₹ 5,000 | ₹ 10,000 |
| సెంటర్ స్ప్రెడ్ | - | ₹ 20,000 |
| బ్యాక్‌పేజి - | ముందుగా రిజర్వు చేసుకోవలెను | |
| ఫ్రంట్ ఇన్‌సైడ్ | - | ₹ 15,000 |
| బ్యాక్ ఇన్‌సైడ్ | - | ₹ 15,000 |

పూర్తి పేజీ సైజు 7.5” × 10.5” అంగుళాలు
బ్యాక్ పేజీ సైజు 7.5” × 8” అంగుళాలు

### చెక్కులు, డ్రాఫ్టులు

- ప్రకటన రుసుము Loksatta Times పేరిట హైదరాబాద్‌లో చెల్లుబాటు అయ్యే విధంగా చెక్/డిడి రూపంలో పంపగలరు.

లేదా

*“లోక్‌సత్తా టైమ్స్” ఎకౌంట్ నం: 62007167836 ఎస్.బి.హెచ్., పంజాగుట్ట బ్రాంచ్, హైదరాబాద్ పేరిట ఆన్‌లైన్ క్రెడిట్ చేసి వివరాలను ఇ-మెయిల్ చెయ్యొచ్చు.*

accountsdept@loksatta.org loksattatimeslsp@gmail.com

**ప్రకటనలు, చెక్కులు ఈ క్రింది చిరునామాకు పంపించండి**

**లోక్‌సత్తా టైమ్స్,**
8-2-674బి/2/9, ప్లాట్ నం : 93
హ్యాపీ వ్యాలి, రోడ్ నం. 13ఎ,
బంజారాహిల్స్, హైదరాబాద్ – 500 034

# మున్సిపాలిటీలకు దఖలు పర్చాల్సిన విధులు

**(రాజ్యాంగం 12వ షెడ్యూలులో సూచించిన 18 అంశాలు)**

1. టౌన్‌ప్లానింగ్‌తో సహా అర్బన్‌ప్లానింగ్
2. భూమి వినియోగం, భవనాల నిర్మాణంపై నియంత్రణ
3. ఆర్థిక సామాజికాభివృద్ధి ప్రణాళికలు
4. రోడ్లు, బ్రిడ్జిలు
5. గృహ, పారిశ్రామిక, వాణిజ్య వినియోగాలకు నీటి సరఫరా
6. ప్రజారోగ్యం, పారిశుద్ధ్యం, వ్యర్థపదార్థాల తొలగింపు
7. అగ్నిమాపక సేవలు
8. పట్టణ సామాజిక వనాలు, పర్యావరణ పరిరక్షణ, జీవావరణ సమతౌల్యత
9. వికలాంగులతో సహా సమాజంలోని బలహీనవర్గాల ప్రయోజనాల పరిరక్షణ
10. మురికి వాడల అభివృద్ధి, మెరుగుదల
11. పట్టణ దారిద్ర్య నిర్మూలన
12. పార్కులు, వనాలు, ఆటస్థలాలు వంటి సౌకర్యాల కల్పన
13. విద్యా సాంస్కృతిక రంగాల అభివృద్ధి
14. స్మశాన వాటికల ఏర్పాటు, నిర్వహణ, విద్యుత్ స్మశాన వాటికల ఏర్పాటు
15. బందెల దొడ్లు, జీవహింస నిరోధం
16. జనన, మరణాల నమోదు, ఇతర ముఖ్య గణాంకాల నమోదు
17. వీధి దీపాలు, బస్‌స్టాపులు తదితర పౌర సౌకర్యాలు
18. కబేళాలు, తోళ్ళ పరిశ్రమలను నియంత్రించడం

# మునిసిపాలిటీలలో సిటిజన్ ఛార్టర్

పౌరుల అవసరాలు తీర్చడానికి కొన్ని పనులకు నిర్దిష్ట గడువును నిర్ణయిస్తూ గడువులోపు పని పూర్తికానట్లయితే గడువు దాటిన తర్వాత ప్రతిరోజుకు 50 రూపాయల పరిహారం దరఖాస్తుదారులకు చెల్లించాలని ఆదేశిస్తూ రాష్ట్ర ప్రభుత్వం పౌరసేవాపత్రాలను ప్రవేశపెట్టింది. 2001 ఏప్రిల్ 25వ తేదీనాటికి 158వ నంబరు జి.వో.ను రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటీలకు, కార్పొరేషన్లకు పంపించింది. ఇందుకోసం విధిగా ప్రతి మున్సిపల్ కార్యాలయంలో సేవాకేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, ప్రజల ఫిర్యాదులు, అర్జీలు ఈ కేంద్రాలలో మాత్రమే స్వీకరించాలని, వాటికి రశీదు ఇచ్చి, రశీదులోనే ఆ పనికి పట్టే సమయాన్ని పేర్కొనాలని ప్రభుత్వం ఆదేశించింది. సమస్యల పరిష్కారానికి గడువును కూడా ఆ ఉత్తర్వులలోనే పేర్కొన్నది.

| | |
|---|---|
| **1. ఆస్తిపన్ను విధింపు, ఇంటినంబరు కేటాయింపు** | **: 15 రోజులు** |
| **2. భవన నిర్మాణ అనుమతులు** | **: 15 రోజులు** |
| **3. నీటికుళాయి మంజూరు - సాధారణ** | **: 30 రోజులు** |
| **ఒ.వై.టి** | **: 10 రోజులు** |
| **4. జనన మరణధ్రువపత్రాలు** | **: 5 రోజులు** |

అర్జీలు గడువులోపు పరిష్కారం కానట్లయితే ఫిర్యాదుదారునికి ఆలస్యమయిన ప్రతిరోజుకి 50 రూపాయల చొప్పున పరిహారం చెల్లించాల్సి వుంటుంది.

**ఫిర్యాదులు**

| | |
|---|---|
| **1. చెత్త తొలగించడానికి** | **: 1 రోజు** |
| **2. మురికి కాల్వ శుభ్రం చేయడానికి** | **: 2 రోజులు** |
| **3. క్రిమికీటకాల నివారణ చర్యలు** | **: 2 వారాలకు ఒకసారి** |
| **4. చెత్తకుండీల ఏర్పాటు** | **: 2 వారాలు** |
| **5. పైపులైన్ల లీకేజీ మరమ్మత్తులు** | **: 1 రోజు** |
| **6. వీధి దీపాల మరమ్మత్తులు** | **: 5 రోజులు** |
| **7. రోడ్ కటింగ్ మరమ్మత్తులు** | **: 7 రోజులు** |

ఈ పనులకు పరిహారం వుండదు.

# మునిసిపల్ కార్పొరేషన్ల ఆదాయ వ్యయాలు- 2009-10

(Rs. in Lakhs)

| Sl. NO | Name of the Corporation | Population (Census, 2001) | Income (Rs. in Lakhs) | Expenditure (Rs. In Lakhs) |
|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5) |
| 1. | Visakhapatnam | 14,38,058 | 89,869.22 | 73,725.43 |
| 2. | Rajahmundry | 3,15,251 | 5,740.54 | 4,236.26 |
| 3. | Kakinada | 2,96,329 | 6,321.17 | 6,273.15 |
| 4. | Eluru | 1,90,062 | 1,468.24 | 1,466.49 |
| 5. | Vijayawada | 8,51,282 | 36,693.14 | 32,865.10 |
| 6. | Guntur | 5,14,461 | 6,125.13 | 6,172.66 |
| 7. | Nellore | 3,78,428 | 4,096.53 | 3,700.00 |
| 8. | Anantatur | 2,18,808 | 2,454.20 | 1,839.17 |
| 9. | Kurnool | 2,69,122 | 12,601.49 | 3,103.23 |
| 10. | Kadapa | 2,89,178 | 4,316.03 | 1,899.96 |
| 11. | Tirupathi | 2,28,202 | 5,137.51 | 4,997.57 |
| 12. | Warangal | 5,30,636 | 6,994.31 | 6,892.27 |
| 13. | Nizamabad | 2,88,722 | 1,922.28 | 1,713.59 |
| 14. | Karimnagar | 2,05,653 | 3,329.04 | 2,267.99 |
| 15. | Ramagundam | 2,33,600 | 1,356.78 | 876.04 |
| | TOTAL | 62,47,792 | 1,88,425.61 | 1,52,028.91 |

Source: Directorate of Municipal Administration, Hyderabad, Andhra Pradesh.

## జిహెచ్ఎంసి ఆదాయ వ్యయాలు

1) గ్రేటర్ హైదరాబాద్ మొత్తం ఆదాయం : 1,799.93 కోట్లు **(2010-11)**

మొత్తం ఖర్చు : 1,859.79 కోట్లు

**_గమనిక :-_ ఈ పట్టికలలో జనాభా వివరాలు 2001కి చెందినవి. 2009-10 సంవత్సరానికి చెందిన మునిసిపాలిటీల జమ ఖర్చులు ప్రకటించేనాటికి 2011 జనాభా లెక్కలు అందుబాటులో లేవు. దీనిని గమనించగలరు.**

# మునిసిపాలిటీల ఆదాయ వ్యయాలు- 2009-10

| Sl.No. | Municipality | Population (Census, 2001) | Income (Rs. in Lakhs) | Expenditure (Rs. in Lakhs) |
|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5) |
| | I. SRIKAKULAM | | | |
| 1. | Srikakulam | 1,09,905 | 1,548.56 | 1,148.85 |
| 2. | Amadalavalasa | 37,931 | 272.78 | 203.34 |
| 3. | Ichapuram | 32,662 | 203.98 | 152.36 |
| 4. | Palasa-Kasibugga | 49,899 | 616.52 | 153.81 |
| 5. | Rajam | 34,697 | 403.48 | 330.77 |
| | TOTAL | 2,65,094 | 3,045.32 | 1,989.13 |
| | II. VIZIANAGARAM | | | |
| 6. | Vizianagaram | 1,74,651 | 2,288.04 | 1,673.62 |
| 7. | Bobbili | 50,096 | 354.22 | 354.11 |
| 8. | Parvathipuram | 49,714 | 317.64 | 260.50 |
| 9. | Salur | 48,354 | 331.71 | 126.80 |
| | TOTAL | 3,22,815 | 3,291.61 | 2,415.03 |
| | III. VISAKHAPATNAM | | | |
| 10. | Anakapalli | 85,486 | 1,435.67 | 1,291.14 |
| 11. | Bhimunipatnam | 45,324 | 389.57 | 380.75 |
| | TOTAL | 1,30,810 | 1,825.24 | 1,671.89 |
| | IV. EAST GODAVARI | | | |
| 12. | Amalapuram | 51,444 | 773.24 | 607.10 |
| 13. | Tuni | 50,368 | 397.31 | 372.07 |
| 14. | Pithapuram | 50,103 | 383.83 | 221.32 |
| 15. | Samalkota | 53,602 | 340.32 | 222.69 |
| 16. | Mandapeta | 47,638 | 373.32 | 269.16 |
| 17. | Ramachandrapuram | 41,370 | 474.87 | 283.90 |
| 18. | Peddapuram | 45,520 | 682.07 | 324.25 |
| | TOTAL | 3,40,045 | 3,424.96 | 2,300.49 |
| | V. WEST GODAVARI | | | |
| 19. | Bhimavaram | 1,37,409 | 2,086.71 | 1,177.05 |
| 20. | Tadepalligudem | 1,02,622 | 896.48 | 471.77 |
| 21. | Palacole | 57,317 | 581.04 | 368.83 |
| 22. | Narsapur | 58,604 | 723.89 | 533.85 |
| 23. | Tanuku | 68,585 | 890.17 | 344.29 |
| 24. | Nidadavolu | 43,143 | 403.69 | 369.41 |
| 25. | Kovvur | 39,372 | 272.06 | 212.01 |
| | TOTAL | 5,07,052 | 5,854.04 | 3,477.21 |
| | VI. KRISHNA | | | |
| 26. | Machilipatnam | 1,79,353 | 1,265.22 | 1,241.10 |
| 27. | Gudivada | 1,13,054 | 795.20 | 804.59 |
| 28. | Nuzvidu | 50,354 | 409.10 | 402.65 |
| 29. | Jaggaiahpet | 40,373 | 407.27 | 190.02 |
| 30. | Pedana | 29,613 | 389.75 | 199.06 |
| | TOTAL | 4,12,747 | 3,266.54 | 2,837.42 |

(Contd.)

# మునిసిపాలిటీల ఆదాయ వ్యయాలు- 2009-10

| Sl.NO | Municipality | Population (Census, 2001) | Income (Rs. in Lakhs) | Expenditure (Rs. in Lakhs) |
|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5) |
| | VII. GUNTUR | | | |
| 31. | Tenali | 1,53,756 | 1,822.57 | 1,151.39 |
| 32. | Narasaraopet | 93,321 | 979.45 | 518.70 |
| 33. | Chilakaluripet | 91,656 | 688.25 | 642.52 |
| 34. | Bapatla | 68,397 | 804.02 | 598.27 |
| 35. | Ponnuru | 57,640 | 787.92 | 430.72 |
| 36. | Repalle | 42,539 | 943.55 | 386.89 |
| 37. | Mangalagiri | 61,981 | 819.88 | 693.45 |
| 38. | Sathenapalli | 51,404 | 364.63 | 257.89 |
| 39. | Macherla | 49,221 | 1,506.98 | 1,471.84 |
| 40. | Vinukonda | 52,519 | 485.51 | 340.26 |
| 41. | Piduguralla | 50,127 | 510.59 | 372.64 |
| | TOTAL | 7,72,561 | 9,713.35 | 6,864.57 |
| | VIII. PRAKASAM | | | |
| 42. | Ongole | 1,50,471 | 2,959.65 | 2,379.22 |
| 43. | Chirala | 84,970 | 660.52 | 600.60 |
| 44. | Markapur | 58,462 | 475.80 | 453.07 |
| 45. | Kandukur | 50,060 | 357.43 | 564.43 |
| | TOTAL | 3,43,963 | 4,453.40 | 3,997.32 |
| | IX S.P.S NELLORE | | | |
| 46. | Kavali | 79,682 | 354.86 | 315.78 |
| 47. | Gudur | 63,518 | 231.12 | 205.07 |
| 48. | Venkatagiri | 48,341 | 159.04 | 149.71 |
| | TOTAL | 1,91,541 | 745.02 | 670.56 |
| | X ANANTAPUR | | | |
| 49. | Hindupur | 1,25,074 | 1,787.39 | 1,487.25 |
| 50. | Guntakal | 1,17,103 | 1,088.82 | 1,012.75 |
| 51. | Tadpatri | 86,843 | 1,400.16 | 1,161.42 |
| 52. | Dharmavaram | 1,03,357 | 949.61 | 942.92 |
| 53. | Kadiri | 76,252 | 801.72 | 581.20 |
| 54. | Rayadurg | 54,125 | 348.56 | 337.83 |
| | TOTAL | 5,62,754 | 6,376.26 | 5,523.37 |
| | XI KURNOOL | | | |
| 55. | Adoni | 1,57,305 | 1,818.73 | 847.52 |
| 56. | Nandyal | 1,52,676 | 2,647.32 | 2,408.09 |
| 57. | Yemmiganur | 76,411 | 553.47 | 326.84 |
| 58. | Dhone | 46,785 | 432.11 | 142.81 |
| | TOTAL | 4,33,177 | 5,451.63 | 3,725.26 |
| | XII Y.S.R | | | |
| 59. | Proddatur | 1,50,309 | 2,214.90 | 995.42 |
| 60. | Jammulaamadugu | 40,514 | 340.29 | 238.78 |
| 61. | Pulivendula | 50,503 | 675.71 | 428.15 |
| 62. | Rajempet | 38,052 | 624.49 | 606.31 |
| 63. | Rayachoti | 72,297 | 953.04 | 257.59 |
| 64. | Badvel | 50,720 | 113.51 | 73.19 |
| | TOTAL | 4,02,395 | 4,921.94 | 2,599.44 |

# మునిసిపాలిటీల ఆదాయ వ్యయాలు- 2009-10

| Sl.NO | Municipality | Population (Census, 2001) | Income (Rs. in Lakhs) | Expenditure (Rs. in Lakhs) |
|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5) |
| | XIII CHITTOOR | | | |
| 65. | Chittoor | 1,52,654 | 1,564.58 | 1,307.47 |
| 66. | Srikalahasti | 70,854 | 448.81 | 596.04 |
| 67. | Madanapalli | 99,967 | 1,560.33 | 1,032.92 |
| 68. | Punganur | 44,314 | 535.55 | 433.31 |
| 69. | Palamaneru | 44149 | 558.33 | 374.31 |
| 70. | Nagari | 56,832 | 443.34 | 155.38 |
| 71. | Puttur | 44,313 | 296.93 | 265.25 |
| | TOTAL | 5,13,083 | 5,407.87 | 4,164.68 |
| | XIV WARANGAL | | | |
| 72. | Jangaon | 43,996 | 607.88 | 379.72 |
| | TOTAL | 43,996 | 607.88 | 379.72 |
| | XV KARIMNAGAR | | | |
| 73. | Jagtyal | 85,521 | 890.98 | 1,037.31 |
| 74. | Ramagundam | 2,36,600 | 1,356.78 | 876.04 |
| 75. | Siricilla | 65,314 | 690.99 | 133.68 |
| 76. | Koratla | 54,012 | 817.12 | 614.59 |
| 77. | Metpally | 42,376 | 229.38 | 341.49 |
| | TOTAL | 4,83,823 | 3,985.25 | 3,003.11 |
| | XVI KHAMMAM | | | |
| 78. | Khammam | 1,59,544 | 1,629.88 | 699.69 |
| 79. | Kothagudem | 79,721 | 835.62 | 699.38 |
| 80. | Yellandu | 42,421 | 415.66 | 168.72 |
| 81. | Palwancha | 69,088 | 0.00 | 0.00 |
| 82. | Sattupalli | 28,000 | 500.33 | 326.63 |
| 83. | Badrachelam | 42,650 | 0.00 | 0.00 |
| 84. | Manuguru | 32,893 | 275.30 | 123.27 |
| | TOTAL | 4,54,317 | 3,656.79 | 2,017.69 |
| | XVI I ADILABAD | | | |
| 85. | Adilabad | 1,09,529 | 638.15 | 409.09 |
| 86. | Mancherial | 70,381 | 1,069.20 | 968.72 |
| 87. | Bellampalli | 66,792 | 281.23 | 279.46 |
| 88. | Nirmal | 75,254 | 411.39 | 280.46 |
| 89. | Bhainsa | 41,331 | 266.88 | 195.69 |
| 90. | Kagaznagar | 59,734 | 266.70 | 271.60 |
| 91. | Mandamarri | 66,596 | 412.57 | 448.27 |
| | TOTAL | 4,89,617 | 3,346.12 | 2,853.24 |

# మునిసిపాలిటీల ఆదాయ వ్యయాలు- 2009-10

| Sl.NO | Municipality | Population (Census, 2001) | Income (Rs. in Lakhs) | Expenditure (Rs. In Lakhs) |
|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5) |
| | XVIII. RANGA REDDY | | | |
| 92. | Tandur | 57,941 | 520.39 | 260.51 |
| 93. | Vicarabad | 42,410 | 565.56 | 285.71 |
| | TOTAL | 1,00,351 | 1,085.95 | 546.22 |
| | XIX NALGONDA | | | |
| 94. | Nalgonda | 1,10,286 | 901.67 | 281.67 |
| 95. | Suryapet | 93,239 | 927.16 | 695.91 |
| 96. | Miryalaguda | 90,886 | 1,143.92 | 452.70 |
| 97. | Bhongir | 50,407 | 1,085.06 | 797.48 |
| | TOTAL | 3,44,818 | 4,057.81 | 2,227.76 |
| | XX MEDAK | | | |
| 98. | Sangareddy | 57,113 | 674.38 | 306.30 |
| 99. | Siddipet | 61,809 | 795.58 | 507.29 |
| 100. | Medak | 41,945 | 165.90 | 143.17 |
| 101. | Sadasivpet | 36,334 | 707.62 | 455.54 |
| 102. | Zaheerabad | 44,589 | 722.73 | 582.26 |
| | TOTAL | 2,41,790 | 3,066.21 | 1,994.56 |
| | XXI MAHABUBNAGAR | | | |
| 103. | Mahbubnagar | 1,30,986 | 1,592.55 | 1,578.65 |
| 104. | Gadwal | 50,941 | 1,208.49 | 456.76 |
| 105. | Narayanpet | 37,563 | 536.48 | 241.87 |
| 106. | Wanaparthi | 50,114 | 502.03 | 379.77 |
| | TOTAL | 2,69,604 | 3,839.55 | 2,657.05 |
| | XXII NIZAMABAD | | | |
| 107. | Bodhan | 71,520 | 545.73 | 406.73 |
| 108. | Kamareddy | 64,496 | 526.50 | 602.64 |
| 109. | Armoor | 40, 518 | 408.81 | 190.82 |
| | TOTAL | 1,76,834 | 1,481.04 | 1,200.19 |
| | ANDHRA PRADESH | 78,02,887 | 82,903.78 | 59,115.91 |

Source: Directorate of Municipal Administration, Andhra Pradesh, Hyderabad.

# పంచాయితీలలో సుపరిపాలన

## I మన గ్రామాలను నివాసయోగ్యం చేసుకుందాం

### (ఏ) గ్రామాలలో అభివృద్ధి జరగలేదా?

మన గ్రామాలు గతం కంటే బాగున్నాయి. కొన్ని గ్రామాలలో సిమెంటు రోడ్లు, తారు రోడ్లు వచ్చాయి. పుంతలు, కంకర రోడ్లు తగ్గుముఖం పట్టాయి. కొన్ని గ్రామాలలో మురికినీరు పోవడానికి సిమెంటు డ్రైనులు, కచ్చా డ్రైనులు వచ్చాయి. చాలా గ్రామాలలో మంచినీటి సరఫరాకి ట్యాంకులు, కుళాయిలు వచ్చాయి. చేతి పంపులు అందుబాటులోకి వచ్చాయి. కొన్ని గ్రామాలలో నీటిని కుళాయిల ద్వారా సరఫరా చేస్తున్నారు. ఇదంతా అభివృద్ధే. కాదని ఎవరూ అనరు. ఇంతమాత్రం చేత గ్రామాలు నివాసయోగ్యం అయినట్టేనా? నిస్సందేహంగా కాదు. అందుకే "నివాసయోగ్యమైన గ్రామాలు" అన్నది అందరి నినాదం కావాలి. అభివృద్ధి ప్రజల జీవితాలలో ప్రతిబింబించాలి. వారికి సుఖ సంతోషాలను అందించాలి.

### (బి) గ్రామాలు నివాసయోగ్యంగా వున్నాయా?

1. ఇప్పటికీ ముక్కు మూసుకోకుండా ప్రవేశించే స్థితి ఏ గ్రామానికీ రాలేదు. రోడ్ల పక్కన, చెరువుగట్లు, కాలువగట్ల పక్కన బహిరంగ మలవిసర్జన సాగిపోతున్నది. ఈ దుర్గంధం గాలిని కలుషితం చేసి ఊరంతా వ్యాపిస్తున్నది. బహిరంగ మల విసర్జన వల్ల నీరు కలుషితం అవుతున్నది. గ్రామం అంతటినీ అనారోగ్యం పాలు చేస్తున్నది. గ్రామంలో ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి వుండితీరాలి. వాటిని అందరూ వినియోగించుకోవాలి. గ్రామంలో ఎట్టి పరిస్థితులలోనూ బహిరంగ మల విసర్జన జరగకూడదు. బహిరంగ మల విసర్జన జరిగే గ్రామం నివాసయోగ్యం కాజాలదు.

2. గ్రామంలో ఎంత మంచి రోడ్లు వున్నా వాటిమీద పెంటకుప్పలు చెత్తకుప్పలు వుండకూడదు. ఇవి గాలిని కలుషితం చేస్తాయి. ఈగల మందల్ని పెంచుతాయి. వీటి ద్వారా గ్రామం అంతటికీ అంటువ్యాధులు సోకుతాయి. ఈ చెత్తను తొలగించడానికి క్రమ పద్ధతిగల ఏర్పాటు వుండాలి. గ్రామంలో పెంటకుప్పలు వున్నంత కాలం ఆ గ్రామం నివాసయోగ్యం కాజాలదు.

3. గ్రామంలో మురుగు నీటి కాల్వలు వుంటే సరిపోదు. అవి పూడి పోకూడదు. మురికి నీరు నిల్వ వుండకూడదు. అలాగే గ్రామంలో మురికి గుంటలు వుండకూడదు. ఇవి వుంటే దోమలు వుంటాయి. దోమలు 18 రకాల జబ్బులకి కారణం అవుతాయి. దోమల దండు వున్న గ్రామం నివాసయోగ్యం కాజాలదు.

4. గ్రామంలో మంచినీళ్ళ టాంకు వుందని, చేతిపంపు వున్నదని సంతృప్తి పడకూడదు. మనం తాగేనీరు కచ్చితంగా మంచిదై వుండాలి. ముందుగా నీటి వనరులను పరీక్షించాలి. అది కలుషితం కానిదై వుండాలి. నీళ్ల టాంకుల్ని నిర్దిష్ట వ్యవధిలో శుభ్రం చెయ్యాలి. ప్రతిరోజు క్లోరిన్ కలపాలి. కుళాయిలకు నీరు సరఫరా చేసే గొట్టాలకు చిల్లుల వల్ల నీరు కలుషితం కాకుండా చూడాలి. ప్రతి కుళాయి దగ్గిర మంచినీరు వస్తుందో లేదో ప్రతి ఆరునెలలకైనా పరీక్ష చెయ్యాలి. చేతి పంపుల నీళ్లను పరీక్ష చెయ్యాలి. పంచాయితీ ఇచ్చే నీటివల్ల జబ్బులు రాకూడదు. పరీక్షించిన మంచినీరు అందించని గ్రామం నివాసయోగ్యం కాదు.

గ్రామాలలో ప్రజలకి వచ్చే 80 శాతం జబ్బులకి ఈ నాలుగు అంశాలే కారణంగా వున్నాయి. జ్వరాలు, వాంతులు, విరేచనాలు, కామెర్లు,- దురదలు వంటి వ్యాధులు మనగ్రామాలను పట్టుకుని వదలడం లేదు. ప్రభుత్వ వైద్యం అందుబాటులో లేక, ప్రయివేట్ వైద్యం భరించరానిదై ప్రజలు నలిగిపోతున్నారు. రోజూ వచ్చి పడుతున్న రోగాలను నయం చేసుకోడానికి పేదలు అప్పుల పాలవుతున్నారు. తిరిగి కోలుకోలేని సుడిగుండం లో పడి పోతున్నారు. ఆరోగ్యం కోసం ఇల్లు గుల్ల అవుతున్నది. జబ్బులతో శరీరాలు డొల్ల అవుతున్నాయి. ఎన్నో పనిరోజులు నష్టపోతున్నారు.

అందుచేత మన ఇల్లు శుభ్రంగా వుంటే సరిపోదు. ఊరు శుభ్రంగా వుండాలి. మన ఇంటినుండి ఈగలు, దోమల్ని తరమడానికి మందులు, పొగల వల్ల ప్రయోజనం వుండదు.

ఈగల్ని, దోమల్ని ఊరినుండి తరిమెయ్యాలి. బహిరంగ మలవిసర్జన లేకుండా,పెంటకుప్పలు చెత్తకుప్పలు లేకుండా వుండే గ్రామాన్ని , మురికి కాల్వలను నిర్వహించగల, పరీక్షించిన మంచినీరు అందించగల గ్రామాన్ని మనం రూపొందించుకోవాలి. ఇలాంటి కృషి చేసేవాళ్ళు పంచాయితీకి పోటీ చెయ్యాలి. ఇవి సాధించగల వారిని ప్రజలు ఎన్నుకోవాలి.

## II ప్రజల సొమ్ముతో నడుస్తున్న ప్రభుత్వ సంస్థల సేవల్ని మెరుగుపర్చాలి

మన గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలు వున్నాయి. వైద్య సేవలు అందించే ఆరోగ్య ఉపకేంద్రాలు ఉన్నాయి. పశువైద్య కేంద్రాలున్నాయి. అంగన్‌వాడీలు, రేషన్ షాపులు వున్నాయి. ఇవన్నీ ప్రజలసొమ్ముతో నడుస్తున్న సంస్థలు. ప్రజలకు సేవలు అందించాల్సిన సంస్థలు.

ప్రభుత్వ పాఠశాలలలో పిల్లల చదువు అంతంత మాత్రం అయింది. సామాన్యులు, పేదలు కూడా తమ పిల్లల్ని ఈ పాఠశాలలకు పంపడానికి ఇష్టపడడం లేదు. స్వంత డబ్బు ఖర్చు పెట్టుకుని కాన్వెంట్లకు పంపాలని మోజుపడుతున్నారు. గతిలేని వాళ్ళకే గవర్నమెంటు స్కూలు అన్నది నానుడి అయింది. గ్రామంలో ఈ పరిస్థితి మార్చలేమా? పంచాయితీలు శ్రద్ధపెడితే పరిస్థితి మెరుగుపడదా?

ప్రజల డబ్బుతో నడిచే పాఠశాలలు మనం ఉపయోగంలోకి తేవాలి. ఉపాధ్యాయులు లేకపోతే తెచ్చుకోవాలి. కనీసం తగినంత మంది విద్యా వాలంటీర్లనైనా ఏర్పాటు చేసుకోవాలి. అదీ లేకపోతే గ్రామంలో స్వచ్ఛందంగా పిల్లలకు పాఠాలు చెప్పడానికి ముందుకు వచ్చే యువతీయువకులను, రిటైర్డ్ ఉద్యోగుల సేవలను ప్రోత్సహించాలి. పాఠశాల మీద, ఇంటి దగ్గర పిల్లల చదువు మీద శ్రద్ధ పెట్టేలా తల్లిదండ్రులను చైతన్యపరచాలి. లబ్దిదారుల సంఘాలను పనిచేయించాలి.

అలాగే వైద్యసేవలు అందించే ఆరోగ్యకేంద్రం దాని నియమ నిబంధనల ప్రకారం పనిచేసేలా చెయ్యాలి. అంగన్‌వాడి సేవలు అందితీరాలి. పశువైద్యకేంద్రం పనిచెయ్యాలి. రేషన్ షాపు నిబంధనల మేరకు సరుకులు అమ్మాలి. పనివేళలు పాటించాలి. ఇలాంటి ప్రభుత్వ సంస్థల మీద పెట్టే లక్షల రూపాయల ఖర్చు మనకళ్ళముందే వృధా అవుతుంటే చూస్తూ ఊరుకోకూడదు. అక్కడ పరిస్థితుల్ని మార్చి తీరాలి. పేదలు, సామాన్యులు పాఠశాలవిద్య, ప్రాథమిక ఆరోగ్యం మీద తమ స్వంత జేబులనుంచి వందలు, వేలు, ఖర్చు పెట్టేస్థితి గ్రామాలలో తొలగిపోవాలి. ప్రభుత్వ సంస్థల సేవలను పొందితీరాలి.

ఈ పనులు చెయ్యగలవారు పంచాయితీకి పాలకులు కావాలి. ఎన్నికల్లో ప్రజలు ఇలాంటి మార్పు తెచ్చేవారిని గెలిపించాలి.

## III వివిధ సంక్షేమ పథకాలు - అమలు తీరు - ఇతర అంశాలు

### (ఏ) ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకి దక్కాలి-అవినీతి లేకుండా అమలు కావాలి

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సుమారు 20 రకాల పథకాలను గ్రామాలలో అమలు చేస్తున్నాయి. యువతకు ఉపాధి దగ్గర నుండి మహిళలు, దళితులు, పేదలు, వృద్ధుల సంక్షేమం కోసం ఈ పథకాలు ఉద్దేశించబడ్డాయి.

ఈ పథకాల సమాచారం సకాలంలో లబ్దిదారులకు అందడంలేదు. పదవులలో వున్నవారి అనుచరులకి, అనర్హులకి అవి అందుతున్నాయని, అవినీతి చోటుచేసుకుంటుందన్న విమర్శలు రోజూ వింటున్నాం. కళ్ళారాచూస్తున్నాం. ఈ పథకాలు సద్వినియోగం కావడానికి తగిన చర్యలు తీసుకోవాలి.

పథకం వస్తే దాని వివరాలు ముందుగా ప్రజలకు తెలియజెప్పే ఏర్పాటు వుండితీరాలి.

అర్హులైన లబ్ధిదారుల జాబితాను రూపొందించడం - గ్రామసభలలో వాటిని ఆమోదించే ఏర్పాటు వుండాలి.

ఎంపికలో గాని, పథకం ప్రయోజనం పొందేటప్పుడు గాని అవినీతి జరగకుండా తగు ఏర్పాటు వుండాలి. అన్ని పథకాలను ఈ పద్ధతుల్లో అమలు చేస్తే అవినీతి లేకుండా అర్హులకు ఈ పథకాల ప్రయోజనం చేకూరుతుంది.

ఇలా ప్రభుత్వ పథకాలు చిత్తశుద్ధితో అమలు చేసేవారు ఎన్నికల్లో నిలబడాలి. అలాంటి వారిని ప్రజలు ఎన్నుకోవాలి.

### (బి) ఇతర అంశాలు:

గ్రామంలో అందరికీ అవసరమైన అంశాలు వుంటాయి. గ్రామం పచ్చగా వుండాలి. చెట్లు పెంచాలి. పిల్లలు ఆడుకోడానికి స్థలం వుండాలి. సభలు సమావేశాలు

జరుపుకోడానికి సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు చిన్న ఏర్పాటు వుండాలి. శ్మశానాల లో కనీస వసతులు వుండాలి. ఇలాంటి ప్రజావసరాలను తీర్చడానికి ప్రత్యేక శ్రద్ధ చూపగలవారు ఎన్నికలలో నిలబడాలి. అలాంటి వారినే ప్రజలు ఎన్నుకోవాలి.

## IV పంచాయితీలు - సుపరిపాలన

పంచాయితీల సమావేశాలు జరుగుతున్న తీరును మార్చడం ద్వారా, పంచాయితీ అందించే సేవలను క్రమబద్ధం చెయ్యడం ద్వారా అవినీతికి తావులేని విధంగా తగిన ఏర్పాట్లు చెయ్యడం ద్వారా పంచాయితీలు సుపరిపాలనను అందించడానికి వీలుంది.

### (ఎ) సమావేశాల సక్రమ నిర్వహణ

- పంచాయితీ ఆఫీసులోనే పంచాయితీ సమావేశాలు విధిగా జరగాలి. పార్లమెంటు, అసెంబ్లీలలో ప్రజలు ప్రేక్షకులుగా పాల్గనడానికి గ్యాలరీల ఏర్పాటు వుంది. పంచాయితీ సమావేశాలలో ప్రజలు ప్రేక్షకులుగా పాల్గనడానికి చట్టం వీలు కల్పిస్తున్నది. కాని పంచాయితీ సమావేశాలలో అలాంటి ఏర్పాట్లు ఎక్కడా లేవు. ఇకనుంచైనా అలాంటి ఏర్పాటు చేయించాలి.
- గ్రామసభ విధిగా బహిరంగ ప్రదేశం లో జరగాలి. సభ జరిగే తేదీ, సమయం ప్రదేశం విధిగా ప్రజలకు దండోరా టముకు ద్వారా లేదా కరపత్రం ద్వారా తెలియచేసే ఏర్పాటు వుండాలి. గ్రామసభలో పంచాయితీ జమాఖర్చులు, చేపట్టనున్న పనుల వివరాలు వెల్లడించాలి. లబ్దిదారుల ఎంపిక గ్రామసభలో జరగాలి. ప్రజలు తమ అభిప్రాయాలు చెప్పడానికి అవకాశం ఇవ్వాలి. గ్రామసభలో ప్రజలు వ్యక్తం చేసిన అభిప్రాయాలను రికార్డు చేసి పంచాయితీ సమావేశంలో ఆ అంశాలను చర్చకు పెట్టి నిర్ణయాలు చేసే సంప్రదాయాన్ని ఆచరణలోకి తేవాలి.
- పంచాయితీ పరిధిలోకి వచ్చే విద్యా కమిటీల, తల్లుల కమిటీల, రేషన్ షాపు లబ్దిదారుల సమావేశాలు నిర్వహించి ప్రజల భాగస్వామ్యంతో ఆ సంస్థలు పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలి.

### (బి) సమాచారహక్కు – సిటిజన్స్ ఛార్టర్లు

- పంచాయితీ పాలనలో సమాచార హక్కు చట్టాన్ని పూర్తిగా అమలు చెయ్యాలి. పంచాయితీల ఆదాయ, వ్యయాల పట్టిక, ఆఫీసు సిబ్బంది జీతభత్యాల వివరాలు, విధులు–బాధ్యతల పట్టిక, ఇతర సమాచార పట్టికలను పంచాయితీ ఆఫీసు బోర్డుపై పెట్టాలి.

  పంచాయితీ చేపట్టిన ప్రతి పని దగ్గర దాని అంచనా వ్యయం, ఇతర వివరాల బోర్డులు పెట్టాలి.
- పంచాయితీకి సంబంధించి ప్రజలు కోరిన సమాచారం, లబ్ధిదారుల జాబితాలు, పనుల ఎస్టిమేట్ కాపీలు, తీర్మానాల కాపీలు, పన్నులకు సంబంధించిన వివరాలు అన్నీ ప్రజలకు అందించే ఏర్పాటు చెయ్యాలి.
- పంచాయితీలు అందించే పంచాయితీ, రెవెన్యూ సేవలకు సంబంధించిన సిటిజన్స్ ఛార్టర్లను అచ్చువేసి ప్రతి కుటుంబానికి పంపిణీ చెయ్యాలి. ప్రజల దరఖాస్తులను ఫిర్యాదులను నమోదు చెయ్యడానికి రిజిష్టర్లను నిర్వహించాలి. వాటి అమలు తీరును సమీక్షించాలి. అవినీతి లేకుండా సేవలు అందించే ఏర్పాటు జరగాలి.

### (సి) పంచాయితీ ఆస్తుల నమోదు

పంచాయితీ అధీనంలోని అన్ని ఆస్తుల వివరాలను నమోదు చెయ్యాలి. ఖాళీ స్థలాలు బిల్డింగులు–ఫలవృక్షాలు–చెరువులు, వగైరా వివరాలు వాటి అంచనా విలువలు చూపించే పట్టికను రూపొందించాలి.

### (డి) గ్రామాభివృద్ధికి సూక్ష్మ ప్రణాళిక

గ్రామాభివృద్ధికి సూక్ష్మ ప్రణాళికను రూపొందించాలి. మౌలిక వసతులు ప్రాథమిక అవసరాలకు సంబంధించి దశలవారీగా నిర్దిష్ట కాల పరిమితితో సాధించే ప్రగతికి ఈ ప్రణాళికలు మార్గ దర్శకంగా వుండాలి.

దళితులు, బలహీన వర్గాలు, మహిళలకు నిధుల కేటాయింపులు, సామాజిక అభివృద్ధిని, వారి ఆత్మగౌరవాన్ని పెంపొందించే కార్యకలాపాలకు ప్రాధాన్యత వుండేలా ఈ ప్రణాళికను రూపొందించాలి.

ఇలాంటి సుపరిపాలనను అందించే వారు ఎన్నికలలో పోటీకి సిద్ధం కావాలి. అలాంటి వారిని ప్రజలు గెలిపించాలి.

గ్రామ పంచాయితీ సమావేశాలన్నింటిలో ప్రజలు పాల్గనేందుకు వీలు కల్పించితీరాలి. అయితే కొన్ని నిర్దిష్టమైన సందర్భాలలో సభాధ్యక్షుడు, ప్రజలను లేదా ఒక నిర్దిష్టమైన వ్యక్తిని సమావేశం నుండి వెళ్ళిపోవాల్సిందిగా ఆదేశించవచ్చు.

(జి.వొ. నంబరు 227, పంచాయితీరాజ్, రూరల్ డెవలప్‌మెంట్ అండ్ రిలీఫ్-పంచాయిత్స్,II తేది 13-4-1995, రూల్ నెంబర్ 5)

## V సమాజ హితాన్ని కోరే మంచి రాజకీయం కావాలి

రాజకీయం ఎందుకు అన్న ప్రశ్న మనం వేసుకోవాలి. సరైన అర్థాన్ని మనం తెలుసుకోవాలి. ప్రజలు తమంతట తాము చేసుకోలేని పనులను చక్కబెట్టేది రాజకీయం. సమాజంలో వివిధ తరగతుల వారుంటారు, వారిమధ్య అంతరాలు, వ్యత్యాసాలు వుంటాయి. ఈ అంతరాలను అధిగమించి, సామరస్యాన్ని అభివృద్ధిలో సమతూకాన్ని సాధించేది రాజకీయం. సమాజంలో వనరులు ఎప్పుడూ పరిమితంగా వుంటాయి. ప్రజల అవసరాలు అపరిమితంగా వుంటాయి. ఈ రెండింటికీ మధ్య వారధి కట్టేది రాజకీయం. ప్రజలు తమంతట తాము సమకూర్చుకోలేని విద్య, ఆరోగ్యం, ఉపాధి అవకాశాల కల్పనకు తగిన పరిష్కారాలను కనుగొనేది రాజకీయం. ప్రజల ఆకాంక్షలకు ఒక రూపం ఇచ్చి, దానికి ఒక లక్ష్యాన్ని నిర్దేశించి ప్రజల్ని లక్ష్యసాధన వైపు నడిపించేది రాజకీయం. సమాజహితం కోసం ప్రభుత్వాల ఏర్పాటుకు, నిర్వహణకు ప్రజల్ని సమీకరించేది రాజకీయం.

రాజకీయం కేవలం అధికార క్రీడ మాత్రమే కాదు. దానికి అధికారం ఒక సాధనం మాత్రమే. రాజకీయం పరిధి అంతకంటే విస్తృతమైంది, విశాలమైంది. ప్రజల దైనందిన జీవితంలో రాజకీయం స్పృశించని రంగం అంటూ ఏదీ వుండదు. సమాజహితం కోసం చేసే ప్రతి కార్యకలాపం రాజకీయమే. గ్రామం కోసం, రాష్ట్రం కోసం, దేశం కోసం చేసే ప్రతి పనీ రాజకీయమే. అందుకే రాజకీయం ఒక పవిత్ర సామాజిక వ్యాసంగం.

రాజకీయం ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులకి, పార్టీలకి, వారి కార్యకర్తలకి మాత్రమేకాదు, ప్రజలందరికీ అవసరం. ప్రజలు ఓటు ద్వారా తమ అధికారాన్ని, పన్నుల ద్వారా తమ సొమ్మునీ ఎవరి చేతుల్లో పెట్టాలో తెలుసుకోవడం రాజకీయం. తమ పిల్లల చదువు, కుటుంబ ఆరోగ్యం, తమ గ్రామాభివృద్ధి ఎవరు ఎలా మెరుగు పరుస్తారో తెలుసుకోవడం రాజకీయం. అందువల్ల రాజకీయం మనందరి అవసరం. ప్రజాస్వామ్యం మనుగడకి, సుపరిపాలనకు మంచి రాజకీయం తప్పనిసరి.

ప్రస్తుతం మన కళ్ళముందు నడుస్తున్నది నకిలీ రాజకీయం. అందుకే "రాజకీయం అంటే తప్పుడు పని" అన్న అర్థం ప్రజల్లో స్థిరపడింది. "ఇంటర్వ్యూ బాగా చేశానంటున్నావ్ నీకు ఉద్యోగం ఎందుకు రాలేదు." అన్న ప్రశ్నకి "అన్ని అర్హతలూ వున్నా నీకు ప్రభుత్వం ఇల్లు ఎందుకు కేటాయించలేదు." అన్న ప్రశ్నకి, "మీ యువశక్తి బృందానికి లోను ఎందుకు మంజూరు కాలేదు." అన్న ప్రశ్నకి "మీ మహిళా బృందానికి రివాల్వింగ్ ఫండ్ ఎందుకు రాలేదు." అన్న ప్రశ్నకి వచ్చే సమాధానం ఒక్కటే ''రాజకీయం జరిగిపోయింది సార్, మీకు తెలియందేముంది" అంటారు. రాజకీయం అంటే అవినీతి, దగా,మోసం అన్న అర్థం స్థిరపడిందనడానికి ఇంతకంటే ఉదాహరణ అక్కరలేదు.

ఎన్నికల్లో కోట్లు ఖర్చుపెట్టడం, తిరిగికోట్లు దండుకోవడం ప్రస్తుతం రాజకీయం అయింది. ఎన్నికల్లో గెలవడానికి తప్పుడు పనులు చెయ్యడం రాజకీయం అయింది. అక్రమ సంపాదనకు రాజకీయం రాచమార్గం అయింది. పదవిని, అధికారాన్ని తనకోసం, తన అనుచరుల కోసం వినియోగించడం రాజకీయం అయింది

అందుకే మర్యాదస్తులు రాజకీయాలకి దూరం అయ్యారు. రాజకీయాలలో మంచి చేద్దామనుకునే వారికి అవకాశాలు సన్నగిల్లి పోతున్నాయి. ఈ రాజకీయపతనం ప్రజాస్వామ్యానికి హాని చేస్తుంది. మన గ్రామాలకి, దేశానికి చెరుపు చేస్తుంది. స్వచ్ఛమైన పాలన అందించాల్సిన రాజకీయం అవినీతికి, అక్రమాలకు నెలవుకావడం అంటే, కంచే చేను మెయ్యడం అన్నమాట.

ఇది తప్పుడు రాజకీయం, ఇది క్షీణ రాజకీయ సంస్కృతి. దీనిని మనం వదిలించుకోవాలి. నిజమైన రాజకీయం కోసం, నూతన రాజకీయ సంస్కృతి కోసం మనం నడుం బిగించాలి. మంచి రాజకీయం వల్ల ప్రయోజనం పొందే యువత, మహిళలు,దళితులు,బలహీనవర్గాలు, ఇలాంటి మార్పు రావాలని ఆకాంక్షించే ఇతరులందరూ కలిసి నడవాలి. ఈ దుష్ట రాజకీయాన్ని మార్చాలి. సమాజహితం కోరే రాజకీయాన్ని, పిల్లల చదువునీ, మన కుటుంబాల ఆరోగ్యాన్ని, యువతకు ఉపాధినీ, గ్రామాల అభివృద్ధినీ పట్టించుకునే రాజకీయాన్ని సాధించాలి. మనకు, మన గ్రామానికి మంచి చేసే రాజకీయాన్ని పెంపొందించాలి. అందుకు సారథులుగా నిలిచేవారు ముందుకు రావాలి. ప్రజలు అలాంటివారిని ఆదరించాలి.

## VI మంచి నాయకత్వాన్ని అందించాలి

మనం ప్రస్తుతం చూస్తున్న రాజకీయ నాయకత్వం సమాజహితం కోసం ఏర్పడింది కాదు. ఇది కృత్రిమ నాయకత్వం. ఈ కృత్రిమ నాయకత్వం సమూహపు ఆకాంక్షలను వ్యక్తీకరించడం ద్వారా పుట్టిందికాదు. నాయకత్వం పొందడానికి తేలికగా రెచ్చగొట్టే భావోద్రేకాల మీద ఆధారపడుతున్నది. ప్రజల ఇష్టపూర్వకమైన నాయకత్వం కాదు, పదిమంది వందిమాగధుల్ని పోషించడం ద్వారా తెచ్చుకున్న నాయకత్వం.

వీళ్ళకి నాయకత్వం ఒక బాధ్యతకాదు, ఒక బిరుదు, ఒకహోదా. మంచి నాయకత్వాన్ని అందించడం ద్వారా పదవులు రావడం కాదు, పదవుల్ని కొనుక్కోవడం ద్వారా నాయకత్వాన్ని చేజిక్కించుకోవడం. సమాజం కోసం కష్టనష్టాలు భరించడం కాదు, తమ స్వార్థానికి సమాజాన్ని కష్టాల పాలు చేయడం. ప్రజల ప్రేమానురాగాలతో పొందే అధికారానికి బదులు రౌడీలు, కండబలంతో బలవంతంగా పొందే పెత్తనం. వదవిని ప్రజాసేవకు బదులుగా అక్రమ సంపాదనకీ, వందిమాగధుల పోషణకి వినియోగించుకోవడం. ఇదీ మనం చూస్తున్న వారిలో అత్యధికులు పోషిస్తున్న నాయకత్వ పాత్ర. ఇలాంటి కృత్రిమ నాయకత్వాన్ని కొత్తగా రాజకీయాలలోకి వచ్చేవారు అనుకరించకూడదు. నాయకత్వం ఒక సామాజిక బాధ్యతగా వారు నిర్వహించాలి. పదవి సమాజ సేవకే గాని స్వార్థానికి కాకూడదు. ప్రజాస్వామ్యంలో ప్రజలే ప్రభువులు–నాయకులు ప్రభువులు కాదు. ప్రజాప్రతినిధులు ప్రజలకు సేవకులు. ప్రజల సొమ్ముకు ధర్మకర్తలు. నీతినిజాయితీలతో ఇది ఒక సామాజిక బాధ్యతగా మంచి నాయకత్వాన్ని అందించాలి.

**నాయకత్వ బృందం :** ఒక గ్రామంలో వివిధ తరగతుల ప్రజలు వుంటారు. వివిధ ప్రాంతాలు, ఆవాసాలు వుంటాయి. వీరికి ఏదో రూపంలో నాయకత్వం వహిస్తున్న వారుంటారు. అలాంటివారిలో అత్యధికులను సమీకరిస్తే నాయకత్వ బృందం వెనువెంటనే రూపొందుతుంది. అలా కాకుండా ఒక్కరే యూకలిప్టస్ (జామాయిలు) చెట్టులా నిటారుగా ఎదిగి గ్రామానికంతటికీ నాయకత్వం ఇవ్వాలనుకుంటే అది తేలికగా సాధ్యంకాదు. ఒకవేళ సాధ్యం అయినా ఏదో ఒక సామాజిక అంతరాల గాలి బలంగా వీచిందంటే కుప్పకూలిపోతుంది. అందుచేత గ్రామానికి సుపరిపాలన అందించడానికి వివిధ తరగతుల, ప్రాంతాలకు ప్రాతినిధ్యం వహించే సమర్థులైన వారిని గుర్తించి నాయకత్వ బృందంగా రూపొందించాలి. అది గ్రామంలో పెను మార్పులు సాధించడానికి తగిన శక్తిని కలిగిస్తుంది.

**లక్ష్యం ముఖ్యం కావాలి :** ఈ నాయకత్వ బృందానికి పదవులు పొందడం, పోటీచెయ్యడం కంటే గ్రామాభివృద్ధికి కొత్త అర్థాన్ని, పంచాయితీపాలనకు కొత్త అర్థాన్ని ఇచ్చి కొత్త రాజకీయ సంస్కృతి కోసం చేసే ప్రయత్నం విజయవంతం కావడం ముఖ్యం. ఈ లక్ష్యసాధనకు అవసరమైతే బృందం బైటవారికి అవకాశం ఇవ్వడానికి సిద్ధపడాలి. అలాగే రిజర్వేషన్లు, రొటేషన్ల వల్ల ఈ బృందంలో ముందు అనుకున్న వారికి అవకాశాలు రాకపోవచ్చు,

ఇతరులకి అవకాశాలు ఇవ్వవలసిరావచ్చు. ఏమైనా లక్ష్యం ప్రధానం కావాలి, ఎవరు పోటీ చేశారన్నది ప్రధానం కాకూడదు. అలాంటి విశాలమైన ఆలోచనలలో మంచినాయకత్వాన్ని గ్రామానికి అందించాలి.

**దళితులు, బలహీన వర్గాలు, మహిళలు:** మన సమాజంలో రకరాల కారణాల వల్ల దళితులు, బలహీనవర్గాలు, మహిళలు సామాజిక అభివృద్ధిలో వెనుకబడి వున్నారు. ఈ వర్గాలకి సామాజిక న్యాయం, వారి ఆత్మగౌరవాన్ని పెంపొందించే ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలి. మంచి నాయకత్వ బృందం అభివృద్ధిలో సమతూకానికి ప్రాధాన్యత ఇచ్చేది కావాలి.

## VII ఎన్నికల్లో గెలుపునకు మంచి మార్గాలనే అనుసరించాలి

ఎన్నికల్లో పోటీ చేసేవారికి ప్రజల మీద నమ్మకం వుండాలి. విశ్వాసం వుండాలి. గౌరవం వుండాలి. ప్రజలు తమకు మంచి జరగాలని కోరుకుంటారు. సుఖంగా జీవించాలని కోరుకుంటారు. తమ పిల్లలు, కుటుంబం వృద్ధిలోకి రావాలని కోరుకుంటారు. ఇలాంటి మంచికి, ఇలాంటి మార్పుకి ప్రజలు మద్దతు నిస్తారు,తోడ్పాటునిస్తారు.

ఎన్నికల్లో ఎవరికి ఓటు వేసినా జరిగేది ఏమీ లేదనుకున్నప్పుడు, చచ్చిన వాడి పెళ్ళికి వచ్చిందే కట్నం అనుకుంటారు. ఎన్నికల్లో పంచే డబ్బు, సారా, చీరలు, బిందెలకు మోజుపడతారు. ఇప్పుడు పోటీచేసే అభ్యర్థులందరూ డబ్బు, సారా అందరికీ ఇచ్చిపోతున్నారు. ఇద్దరు ముగ్గురు అభ్యర్థులు డబ్బులు ఇచ్చినప్పటికీ, పుచ్చుకున్న వారికి వున్నది ఒకటే ఓటు. దానిని డబ్బు ఇచ్చిన వారందరికీ ఎలాగూ

వెయ్యలేరు. డబ్బులు పంచిన అందరిలో గుడ్డిలో మెల్లగా తనకు నచ్చిన వారికి మాత్రమే ఓటు వేస్తున్నారు. అంతకుమించి ఎంచుకోడానికి తగిన మంచి కూడా అందుబాటులో లేదు. ఇప్పుడు చెయ్యవలసిందల్లా అలాంటి ప్రత్యామ్నాయాన్ని ప్రజల ముందుంచడం. మంచి రాజకీయం ప్రజల జీవితాలలో, గ్రామాలలో ఎలాంటి మార్పు తెస్తుందో చెప్పగలగాలి, ప్రజలను ఒప్పించగలగాలి. ఈ ప్రయత్నం జరిగితే ఎందరు డబ్బులు పంచినా తమ మంచికోసం నచ్చినవారికి ప్రజలు ఓటేస్తారు. అందుకు ప్రజల్ని చైతన్యపరిచే కార్యక్రమాలు ముమ్మరంగా చేపట్టాలి.

### 1. ఎన్నికలు ప్రజలకోసం అన్న విషయం స్పష్టం చెయ్యాలి

ఎన్నికలు పార్టీల కోసం కాదు, పోటీ చేసే అభ్యర్థుల కోసం కాదు, వారు పదవులు పంచుకోవడం కోసం కాదు,ఎన్నికలు ప్రజల కోసం. ప్రజాస్వామ్యంలో ప్రజలే ప్రభువులు. ప్రజా ప్రతినిధుల్ని ఎన్నుకునే అధికారం ప్రజలది. అలాగే పరిపాలన పేరుతో జరిగే ఖర్చు, పథకాలు, సంస్థల నిర్వహణకు అయ్యే సొమ్ము అంతా ప్రజలదే. ఈ సొమ్ము ప్రజల పన్నుల సొమ్ము. ఒక వ్యవసాయ కూలి రోజంతా కష్టపడి 50 రూపాయలు సంపాదించి సాయంత్రం బజారులో బియ్యానికి, నూనెకు, సబ్బుకి బట్టలకీ ఖర్చు పెడితే ఆ 50 రూపాయలలో 10రూపాయలు పన్నుగా చెల్లిస్తున్నాడు. ఈ డబ్బే ప్రభుత్వాలు ఖర్చు చేస్తున్నాయి.

ఈ సొమ్ముని, దానిని ఖర్చు చేసే అధికారాన్ని ఎవరి చేతుల్లో పెట్టాలో తేల్చుకునేది ఎన్నికలు. ఎవరికి తాళంచెవి ఇవ్వాలో నిర్ణయించుకునేది ఎన్నికలు. ఎన్నికలు ప్రజల డబ్బుకీ, అధికారానికి సంబంధించిన అంశం. ప్రజలు తమ మంచి తాము తెలుసుకోవాలి. గ్రామాలలో వివిధ కార్యక్రమాలకి, పథకాలకి, సంస్థల నిర్వహణకి అయ్యే లక్షల రూపాయఖర్చు సద్వినియోగం కావాలి. ఎన్నిక రోజున ఇచ్చే వంద, యాభై రూపాయలకు అనాలోచితంగా ఓటు వెయ్యకూడదు. ఇలా డబ్బుతో గెలిచిన వారు ప్రజల ఆరోగ్యాన్ని, పిల్లల చదువుని పట్టించుకోవడం లేదు. దానివల్ల ప్రజలు ఆరోగ్యాన్ని కోల్పోతున్నారు. వందలు, వేలు నష్టపోతున్నారు. వీటిని చక్క దిద్దగల వారికి ఓటేసి, గెలిపిస్తే ఎన్నికలనాడు వచ్చే వంద రూపాయల కంటే, వందల వేల రూపాయల ప్రయోజనం ఎలా కలుగుతుందో ప్రజలకు వివరించాలి. ప్రతి ఇంటిలోనూ ఇలాంటి చర్చ జరగాలి. ఈ చర్చ మంచి మార్పుకి దారి తీస్తుంది.

### 2. మార్పు అవసరమైన వారిని ఏకం చెయ్యాలి

మన గ్రామాలలో దళితులు, బలహీన వర్గాల వారు గణనీయమైన సంఖ్యలో వుంటారు. వారు నివసించే ప్రాంతాలు కూడా అభివృద్ధిలో వెనుకబడే వుంటాయి. అందరికి మరుగుదొడ్లు, డ్రైయినేజీ సౌకర్యం, చెత్తా చెదారం తొలగింపు, రక్షిత మంచినీటి సరఫరా వల్ల ఈ తరగతుల ప్రజలు ప్రయోజనం పొందుతారు.

ప్రభుత్వ పథకాలన్నీ ఈ తరగతులకు ఉద్దేశించబడి వుంటాయి. అర్హులకి పథకాలు దక్కడం, అవినీతి లేకుండా అందించడం వల్ల వారికి ఎంతో మేలు జరుగుతుంది.

అలాగే ఈ సామాజిక తరగతులతో పాటు, ఇతర వర్గాలలోని పేదలు అందరూ పాఠశాల చదువు మెరుగు పడితే, వైద్యసౌకర్యం అందుబాటులోకి వస్తే, అంగన్‌వాడి కేంద్రం, రేషన్‌షాపు సక్రమంగా నిర్వహించబడితే హెచ్చు ప్రయోజనం పొందుతారు.

పంచాయితీలలో సుపరిపాలనవల్ల మహిళలకు, యువతకి ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడానికి తోడ్పడతాయి.

ఇలా మార్పువల్ల ప్రయోజనం పొందే వివిధ తరగతులను, అన్ని వర్గాలలోని పేదలను సంఘటితం చెయ్యాలి. ఈ మార్పు సాధించుకోవాలన్న తపన కలిగించాలి. ఈ తరగతుల నుండి నాయకత్వాన్ని పెంపొందించడానికి ప్రోత్సాహం ఇవ్వాలి.

మార్పువల్ల ప్రయోజనం పొందే వారిని సంఘటితపర్చగలిగితే మార్పు అనివార్యం అవుతుంది.

### 3. వ్యతిరేక ప్రచారానికి తావు ఇవ్వకూడదు

గ్రామాలలో పాతుకుపోయిన రాజకీయ వైరుధ్యాలుంటాయి. కొన్నిచోట్ల కులపరమైన వర్గపరమైన వైషమ్యాలుంటాయి. ఎన్నికల్లో గెలుపుకోసం ఏదో ఒక వర్గాన్ని భుజాన వేసుకుని సమస్యలో భాగం కాకండి. ఎదుటివారి తప్పులమీద, బలహీనతల మీద గెలవాలని ప్రయత్నించకూడదు. గ్రామంలో తీసుకురాదలిచిన మార్పుల మీద, దానివల్ల ప్రజలకు కలిగే ప్రయోజనం మీదే ప్రచారం జరగాలి. చర్చ జరగాలి. ఎన్నికలలో వ్యతిరేక ప్రచారం గ్రామాలలో మరింత సంఘర్షణ పెంచుతుందే తప్ప మంచి మార్పుకి దోహదం చేయదు.

**4. పెద్దల సహకారానికి ప్రయత్నించాలి :** మంచి కోసం చేసే ఈ ప్రయత్నాలకు అన్ని తరగతుల పెద్దల సహకారం కోసం కృషి చేయాలి. ఎన్నికల్లో గెలిస్తే ఇలాంటి పెద్దలతో, అభివృద్ధిని కోరే వ్యక్తులతో, వివిధ పార్టీ ముఖ్యులతో సలహా మండలిని ఏర్పాటు చేసి అందరి సహకారంతో గ్రామాభివృద్ధికి కృషి చేస్తామని ప్రకటించాలి. ఎన్నికల తర్వాత మళ్ళీ ఎన్నికల వరకు గ్రామం అభివృద్ధి ఒక్కటే రాజకీయంగా వుండాలని తెలియజెయ్యండి. సర్పంచిగా ఓడిపోయిన అభ్యర్థిని పంచాయితీకి ఆహ్వానితునిగా చేసి గ్రామమంతా ఒకటిగా అభివృద్ధికి కృషి చేసేలా ప్రయత్నిస్తామని ప్రకటించాలి.

**5. ప్రజల విశ్వాసం చూరగొనే విధంగా వ్యవహరించాలి**

ప్రజలకు సేవలు అందించడం కోసం పోటీ చేసేవారు, రాజకీయానికి కొత్త అర్థం ఇవ్వాలనుకునేవారు అందుకు తగిన విధంగా వ్యవహరించాలి.మాటల వల్ల ప్రజల్లో విశ్వాసం కలగదు. చేతల వల్ల అది కలుగుతుంది.

ఇలాంటి బృందంలో ఎట్టి పరిస్థితులలోనూ అవినీతిపరులు, అరాచక శక్తులు, నేరచరితులు వుండకూడదు.

మార్పువల్ల అత్యధిక ప్రయోజనం పొందే దళితులు, బలహీన వర్గాలు, మహిళలు, యువకులు ఇలాంటి బృందంలో గణనీయమైన సంఖ్యలో కీలక నాయకత్వ పాత్ర పోషించే వారై వుండాలి. అది అత్యధికులకు ఆమోదయోగ్యమైన బృందంగా వుండాలి.

ఎన్నికల్లో పోటీ చేసేది పదవికోసం, పెత్తనం కోసం కాదని, ప్రజలకు సేవలు చేయడానికేనని స్పష్టం చెయ్యాలి. ఓటర్లకు డబ్బు, సారా పంపిణీ చేసే ప్రసక్తి వుండదని, ఎన్నికల్లో గెలుపుకోసం తప్పుడు పద్ధతుల్ని అనుసరించబోమని స్పష్టం చెయ్యాలి. ఇది మార్పు కోసం చేసే ప్రయత్నానికి గొప్ప నైతిక బలాన్ని ఇస్తుంది. అదే ప్రజలలో నమ్మకానికి, విశ్వాసానికి దారితీస్తుంది. ఇలాంటి బృందం విజయానికి సోపానం అవుతుంది. ■

# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి



## ఒంగోలు

రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు లోక్‌సత్తా పార్టీ సన్నద్ధం కావాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు అల్లు శివరమేష్‌రెడ్డి పిలుపునిచ్చారు. లోక్‌సత్తా పార్టీ ఇన్‌ఛార్జులు, మండల అధ్యక్ష, కార్యదర్శుల సమావేశం స్థానిక నగర పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. శివ రమేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గానికి 5 వేల మందిని పార్టీలో చేర్చేలా సభ్యత్వం కల్పించాలన్నారు. జూన్ 30వ తేదీలోగా మండల, గ్రామ కమిటీల నిర్మాణం పూర్తిచేయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి నియోజకవర్గానికి 15 స్థానాలు కైవసం చేసుకునేలా సిద్ధం చేయాలని సూచించారు. దీనికోసం అభ్యర్థుల ఎంపికపై నియోజకవర్గ కమిటీలు చర్చించి రిజర్వేషన్ ప్రాతిపదికన ఒక ప్రణాళిక రూపొందించాలన్నారు. అనంతరం అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర స్క్రీనింగ్ కమిటీ ఏర్పాటు చేయాలన్నారు. నియోజకవర్గానికి ఎ,బి,సి, గ్రేడ్‌లు గుర్తించి ప్రాధాన్యం, ఆ ప్రాంతాల్లో పార్టీ బలోపేతానికి చర్యలు తీసుకోవాలన్నారు.

**జూన్ ఒకటి నుంచి సభ్యత్వం**

జిల్లా కేంద్రమైన ఒంగోలు నగరంలో జూన్ ఒకటో తేదీ నుంచి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపడుతున్నట్టు తెలిపారు. జూన్ 15 నుంచి 30 వరకు డివిజన్ల వారీ కమిటీలు ఏర్పాటు చేయాలని నాయకులకు సూచించారు. ప్రజల సమస్యలే అజెండాలో ఉంచాలని కోరారు. సమావేశంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు, ఇన్‌ఛార్జి ప్రధాన కార్యదర్శి ఎండీ రఫీఅహ్మద్, సంయుక్త కార్యదర్శి మారుతీప్రసాద్, రాష్ట్ర కమిటీ నాయకులు డా॥ ఎన్. రాధాదేవి, ఒంగోలు, చీరాల కందుకూరు, మార్కాపురం తదితర నియోజకవర్గాల ఇన్‌చార్జులు పాల్గొన్నారు.

## పంచాయితీలకు దఖలు పర్చాల్సిన విధులు

(రాజ్యాంగం 11వ షెడ్యూలులో సూచించిన 29 అంశాలు)

1. వ్యవసాయం, వ్యవసాయ విస్తరణ
2. భూమి అభివృద్ధి, భూసంస్కరణలు అమలు, భూముల ఏకీకరణ, భూసార రక్షణ
3. చిన్న తరహా నీటి పారుదల, నీటి నిర్వహణ, నీటి వాలు అభివృద్ధి
4. పశు సంవర్ధక, పాడి పరిశ్రమ, కోళ్ళ పరిశ్రమ
5. మత్స్య పరిశ్రమ 6. సామాజిక అడవులు, చేలల్లో చెట్లు పెంచడం
7. చిల్లర ఆటవీ ఉత్పత్తులు
8. లఘు పరిశ్రమలు, ఆహార పదార్థాలను శుభ్రపర్చడం (ప్రాసెస్)
9. ఖాదీ, గ్రామ, కుటీర పరిశ్రమలు
10. గ్రామీణ గృహ నిర్మాణం
11. మంచినీరు 12. ఇంధనం, పశుగ్రాసం
13. రోడ్లు, వంతెనలు, ఫెర్రీలు, జలమార్గాలు, ఇతర రాకపోకల సాధనాలు.
14. గ్రామీణ విద్యుదీకరణ, విద్యుచ్ఛక్తి పంపకం
15. సంప్రదాయేతర విద్యుచ్ఛక్తి వనరులు
16. పేదరిక నిర్మూలనా కార్యక్రమాలు
17. విద్య-ప్రాథమిక, సెకండరీ పాఠశాలలు
18. సాంకేతిక శిక్షణ, వృత్తి విద్య
19. వయోజన, అనియత విద్య 20. గ్రంథాలయాలు
21. సాంస్కృతిక కార్యక్రమాలు 22. మార్కెట్లు, సంతలు
23. ఆరోగ్యం, పారిశుధ్యం, ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు
24. కుటుంబ సంక్షేమం 25. స్త్రీ, శిశు అభివృద్ధి
26. సాంఘిక సంక్షేమం, వికలాంగుల, బుద్ధి మాంద్యం కలవారి సంక్షేమం
27. బలహీన వర్గాల, అనుసూచిత వర్గాల, అనుసూచిత జాతుల సంక్షేమం
28. ప్రజాపంపిణీ వ్యవస్థ 29. సామాజిక సంపత్తుల నిర్వహణ

## పంచాయితీల్లో సిటిజన్స్ ఛార్టర్

| పౌర కార్యక్రమము | | కాలపరిమితి |
|---|---|---|
| 1. స్వగ్రామ ధృవీకరణ పత్రము జారీ | : | 02 రోజులు |
| 2. నివాస ధృవీకరణ పత్రము జారీ | : | 02 రోజులు |
| 3. కుల ధృవీకరణ పత్రము జారీ చేయుటకు సమర్ధాధికారికి సిఫారసు | : | 02 రోజులు |
| 4. ఆదాయ ధృవీకరణ పత్రము జారీ చేయుటకు సమర్ధాధికారికి సిఫారసు | : | 02 రోజులు |
| 5. జనన మరణ ధృవీకరణ పత్రముల జారీ ప్రభుత్వ ఉత్తర్వు నెం. 23 పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి (మం.2) శాఖ, తేది. 13.07.2002 ప్రకారము) | : | 05 రోజులు |
| 1. జనన మరణాల రిజిస్ట్రేషన్ | : | 03 రోజులు |
| 2. ఆస్తి పన్ను గణన, ఇంటి నెంబరు కేటాయింపు: | | 15 రోజులు |
| 3. భవన నిర్మాణ దరఖాస్తులు పరిష్కారము | : | 15 రోజులు |
| 4. నీటి సరఫరా మంజూరు | : | 30 రోజులు |
| 5. సమర్ధాధికారికి లేఅవుట్లు సిఫారసు | : | 15 రోజులు |
| 6. ఆస్తి బదలాయింపు (మార్పిడి) | : | 15 రోజులు |
| 7. లైసెన్సుల జారీ | : | 05 రోజులు |
| 8. పహాణి / అడంగల్ | : | 02 రోజులు |

### ఇబ్బందులు తొలగింపు (నివారణ)

| | | |
|---|---|---|
| 1. పైపులైను లీకేజీ మరమ్మత్తులు | : | 24 గంటలు |
| 2. చేతిపంపులు మరమ్మత్తులు | : | 3 రోజులు |
| 3. వీధి దీపములు, పాతబల్బులు / ట్యూబులు బదులు కొత్తవి అమర్చుట | : | 2 రోజులు |
| 4. నిలిచిపోయిన మురుగు కాల్వలు, గుంటలపై ఫిర్యాదు | : | 2 రోజులు |
| 5. రోడ్డు కోతలు, గుంతలు ఫిర్యాదులు | : | 3 రోజులు |
| 6. చెత్తకుండీల శుభ్రత గురించిన ఫిర్యాదులు | : | 2 రోజులు |
| 7. పంచాయతీ, ప్రభుత్వానికి సంబంధించి చెల్లించాల్సిన బకాయిల వివరములతో సమాచారము | : | 5 రోజులు |

గ్రామపంచాయితీలో సేవలు పొందుటకు ప్రతి సేవా కేంద్రంలోని నోటీసు బోర్డుపై దరఖాస్తుదారులు పాటించాల్సిన పద్ధతులను ప్రదర్శించవలెను.

నిర్దేశిత వ్యవధికి మించి దరఖాస్తుదారునికి జాప్యము జరిగినపుడు వారి విలువైన సమయమును వెచ్చించినందుకు దరఖాస్తుదారునికి గ్రామ పంచాయితీ నిధి నుండి అట్టి రోజుకు రూ.10/- చొప్పున టోకెన్ పరిహారము చెల్లించాల్సిందిగా పంచాయితీలను ఆదేశించారు. ఆ పరిహారం సంబంధిత ఉద్యోగి జీతం నుండి మినహాయించాలి.

# గ్రామ పంచాయతీ - విధులు

ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ చట్టం సెక్షన్ 45 ప్రకారం క్రింది తెలియజేసిన విధులను గ్రామ పంచాయతీ తప్పక నిర్వర్తించాలి. ముఖ్యంగా పారిశుద్ధ్యం, లైటింగ్, అంటువ్యాధుల నివారణ, త్రాగునీటి సరఫరా వంటి సేవలు అందించాలి.

**తప్పనిసరిగా నిర్వర్తించవలసిన విధులు :-**

1. గ్రామ పంచాయతీ ఆధానమునందున్న అన్ని భవనాలు, రోడ్లు, వంతెనలు, కల్వర్టులు, కాలువలు, రహదారుల నిర్మాణము, మరమ్మత్తులు, నిర్వహణ.
2. పబ్లిక్ రోడ్లలోను, పబ్లిక్ స్థలములలోను, బజార్లలోను విద్యుత్ దీపములను ఏర్పాటు చేయుట.
3. వర్షపునీరు, మురుగునీరు పోవుటకు కాలువలు త్రవ్వించి, నిర్వహించుట.
4. వీధులను శుభ్రపరచుట, చెత్తకుప్పలను, పిచ్చి మొక్కలు, పొదలు, అడవి మొక్కలు, నాగజముడు మొదలగునవి తొలగించుట. పాడుబడ్డ బావులను, అపరిశుభ్రమైన కుంటలను, మడుగులను, పల్లములను పూడ్చించి గ్రామ పారిశుద్ధ్యాన్ని నిర్వహించడం.
5. సామూహిక మరుగుదొడ్ల ఏర్పాటు మరియు పబ్లిక్ వైనను, ప్రైవేటు వైననూ మరుగుదొడ్డను శుభ్రపరచుటకు ఏర్పాట్లు.
6. దహనవాటికలు, శ్మశనాల ఏర్పాటు, నిర్వహణ మరియు ఎవరూ పట్టించుకోని మానవ, జంతు మృత కళేబరముల సంస్కారము.
7. అంటువ్యాధులు, మలేరియ వంటి వ్యాధులు రాకుండా చూడడము, వచ్చిన వ్యాధులకు చికిత్స చేయించడము.
8. బావులు, కుంటలు లేదా చెరువులు త్రవ్వకము, మరమ్మత్తులు మరియు నిర్వహణ, బట్టలు ఉతుకుటకు, స్నానము చేయుటకు నీటిని మరియు త్రాగుటకు రక్షిత మంచినీటిని సరఫరా చేయుటకు నిర్మాణాలను నిర్మించుట మరియు నిర్వహించుట.
9. కంపోస్టు తయారి.
10. జనన, మరణములు తప్పనిసరిగా నమోదుచేయుట.
11. బందెల దొడ్ల స్థాపన మరియు నిర్వహణ.
12. చట్టము లేక ఏదేని శాసనము ద్వారా లేక వాటి క్రింద తప్పక నిర్వహించువలెనని తెలిపిన ఇతర విషయాలు.
13. గ్రామ పంచాయతీ స్థాయిలో వనరుల అభివృద్ధి ప్రణాళిక రూపొందించుకోవాలి.
14. వివాహముల రిజిస్ట్రేషన్ చేయుట.

**ఐచ్ఛికంగా నిర్వర్తించవలసిన విధులు :-**

పంచాయతీరాజ్ చట్టం సెక్షన్ -46 ప్రకారం గ్రామపంచాయతీ ఆర్థిక పరిస్థితులు అనుకూలించినప్పుడు చట్టంలో తెలియజేసిన 26 ఐచ్ఛిక విధులను నిర్వర్తించాలి. ఐచ్ఛిక విధులలో ఈ క్రింద తెలిపినవి ముఖ్యమైన విధులు :

1. గ్రంథాలయాలు, పఠనామందిరాల స్థాపన మరియు నిర్వహణ.
2. వికలాంగులు, నిరాధారులకు, వ్యాధిగ్రస్తులకు సహాయం కొరకు తగిన ఏర్పాట్లు.
3. మేలురకపు విత్తనాలు ఉత్పత్తి పంపిణీ చేయుట.
4. ప్రదర్శనా క్షేత్రాలు ఏర్పాటు, మేలురకపు వ్యవసాయ పద్ధతుల ప్రచారం చేయుట.
5. కరువు, విపత్తుల సమయాలలో సహాయ కేంద్రాలను ఏర్పాటు చేయుట.
6. కుటీర పరిశ్రమలు మరియు వ్యాపారాలను పెంపొందించుట.

## గ్రామ పంచాయతీ అధికారాలు

**గ్రామ పంచాయితీ అధికారాలు :-**

గ్రామ పంచాయతీకి తన విధుల నిర్వహణలో దాఖలుపరచబడిన అధికారాలు వినియోగించడములో ప్రత్యేకాధికారి ప్రధాన పాత్ర నిర్వహించాలి.

**1) నిధులు సమీకరణలో పన్నులు విధించే అధికారం :**

- ఇంటిపన్ను, ప్రకటనలపై పన్ను విధించి వసూలు చేయు అధికారము (సెక్షన్ 61, 63, 70)
- నీటి సరఫరా, మురుగునీటి కాలువల నిర్మాణం, నిర్వహణ, వీధి దీపాల ఏర్పాటు కొరకు ఇండ్లపై ప్రత్యేక పన్ను విధించు అధికారం (సెక్షన్ 71)
- వ్యవసాయ భూములు, ఖాళీ స్థలాలపై ఐచ్ఛిక పన్నులు విధించే అధికారం, అయితే ఈ విధంగా విధించి వసూలు చేసిన మొత్తాలను ప్రత్యేక పనుల నిమిత్తం వినియోగించాలి.

**2) ఆరోగ్య పరిరక్షణలో :**

- పబ్లిక్ రోడ్లపైకి మురికినీరు ప్రవహించకుండా నిషేధము విధించే అధికారము (సెక్షన్ 93)
- కబేళాలకు స్థలాన్ని ఏర్పాటు చేయడం (సెక్షన్ - 117)
- జంతువధ పైన నియంత్రణ, లైసెన్సు లిచ్చే అధికారం (సెక్షన్ - 118)
- గ్రామములో ఏదేని ప్రాంతము యొక్క పారిశుద్ధ్య పరిస్థితి మెరుగుపరిచే అధికారం (సెక్షన్ - 94)
- లైసెన్సు లేని పందులను, కుక్కలను నాశనము చేయు అధికారం (సెక్షన్ - 92)
- కాంట్రాక్టు పద్ధతిపై పారిశుద్ధ్య పనివారిని నియమించుకొనే అధికారం (జి.ఒ. 551 తేది. 27-3-99)

**3) పబ్లిక్ రోడ్ల నిర్వహణ, రక్షణ :**

- పబ్లిక్ రోడ్ల సమీపములో (20 మీటర్లలోపల) రాళ్ళ త్రవ్వకముపై నిషేధము విధించే అధికారం (సెక్షన్-95)
- పబ్లిక్ రోడ్లపై కల్పించే ఆటంకాలను నిషేధించే అధికారం (సెక్షన్-96)
- తలుపులు, కిటికీలు రోడ్ల మీదకు తెరుచుకొనేటట్లు నిర్మించడమును నిషేధించే అధికారం (సెక్షన్-97)
- రోడ్లపైన ఆక్రమణల తొలగింపు అధికారం (సెక్షన్-98)
- మురుగు కాలువలు, జలదార్లపై భవనముల నిర్మాణమును నిషేధించే అధికారం (సెక్షన్-100)
- పబ్లిక్ రోడ్లపై గోతులు త్రవ్వుటపై నిషేధము విధించే అధికారం (సెక్షన్-101)
- అనుమతి లేకుండా రోడ్లపై చెట్లునరుకుట, లేక నాటుటను నిషేధించే అధికారం (సెక్షన్-102)
- పబ్లిక్ రోడ్లపైన క్రయ, విక్రయాలను నిషేధించడము లేదా లైసెన్సులిచ్చు అధికారం (సెక్షన్-111)

**4) మార్కెట్లపై అధికారం :**

- పబ్లిక్ మార్కెట్లకు స్థలాన్ని కేటాయించే అధికారం (సెక్షన్-104)
- ప్రైవేట్ మార్కెట్లకు షరతులతో కూడిన లైసెన్సు ఇచ్చు అధికారం (సెక్షన్-105)
- ప్రైవేట్ మార్కెట్లను తనిఖీ చేసే అధికారం (సెక్షన్-105, 106 - జి.ఒ.3. తేది. 30-1-97)

5) వాహనాల స్టాండులు మొదలగు వాటికి లైసెన్సులిచ్చి ఫీజు వసూలుచేసే అధికారం, ప్రైవేటు బండ్ల స్టాండులకు లైసెన్సు ఇచ్చు అధికారం (సెక్షన్-115, 116)

6) భవన నిర్మాణాలకు మరియు పునఃనిర్మాణానికి అనుమతినిచ్చే అధికారం (సెక్షన్-121)

7) ఆవిరి మొదలగు ఇతర శక్తితో నడిచే యంత్రాల మూలంగా కలిగెడు న్యూసెన్సు తొలగించుటకు లేదా తగ్గించుటకు అధికారం (సెక్షన్-122)

8) ప్రజాసౌకర్యానికి భంగం కలిగించిన వారిపై అపరాధ రుసుము విధించే అధికారం (సెక్షన్-137)

**9) ఉమ్మడి/సంయుక్త కమిటీలు స్థాపించే అధికారం :**

- రెండు లేక అంతకంటే ఎక్కువ గ్రామపంచాయతీలు కలిసి ఉమ్మడి వైద్యశాలలు, శిశు సంక్షేమ కేంద్రాలు స్థాపించుకొనే అధికారం కలదు (సెక్షన్-47)
- గ్రామ పంచాయతీ, మండల పరిషత్ ఉమ్మడి భాగస్వామ్యము ఉండే సంయుక్త కమిటీని ఏర్పాటుచేసుకోవచ్చు (సెక్షన్-42, 175, 176)
- ఫెర్రీల నిర్వహణకు సంయుక్త కమిటీని ఏర్పాటు చేసుకోవచ్చు (సెక్షన్-57 మరియు జి.ఒ.87. తేది. 13-3-2000)

10) చెట్ల ఫలసాయాన్ని వేలంవేసే అధికారం కలదు (జి.ఒ. 76. తేది. 13-3-2001)

11) గ్రామ పంచాయతీకి స్థిరాస్తిని ఏర్పాటు చేయుటకు, శిథిలమైన వాటిని వేలం వేయుటకు అధికారం కలదు (సెక్షన్-59 మరియు జి.ఒ. 215. తేది.26-6-2001)

12) కోర్టు వివాదాల విషయమై అడ్వకేటును నియమించుకొనే అధికారం కలదు (జి.ఒ. 189. తేది. 6-6-2000)

**13) ప్రవేశము మరియు తనిఖ చేసే అధికారం :**

కార్యనిర్వహణాధికారి లేదా అతనిచే అధికారమివ్వబడిన ఇతర వ్యక్తి కనీసం 6 గంటలు ముందుగా నోటీసు ఇచ్చి ఏదైనా ఇల్లు, భవనము లేదా భూమిలోనికి పగటి సమయంలో తనిఖీ నిమిత్తం ప్రవేశించవచ్చు. (సెక్షన్-132(1) మరియు జి.ఒ.305. తేది. 17-7-98)

14) దుకాణాలు, షాపులలో ప్రవేశించి తూనికలు, కొలతలు మరియు సరుకుల నాణ్యతను పరీక్షించే అధికారం (సెక్షన్-133)

15) చట్టపరమైన చర్యలకు పోలీసు సహకారం కోరే అధికారం (సెక్షన్-139) ■

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అమలవుతున్న పథకాలు / ప్రాజెక్టులు

మన రాష్ట్రంలో ఈ క్రింది పథకాలు / ప్రాజెక్టులు అమలులో ఉన్నాయి

1. వేతన ఉపాధి పథకాలు
2. స్వయం ఉపాధి పథకాలు
3. సాంఘిక భద్రత పథకాలు
4. మానవ వనరుల అభివృద్ధి పథకాలు
5. ఏరియా అభివృద్ధి పథకాలు
6. ఇతర పథకాలు

**1) వేతన ఉపాధి పథకాలు :-**

**ఎ) ఆంధ్రప్రదేశ్ గ్రామీణ ఉపాధి హామీ పథకం :**

నైపుణ్యం అవసరంలేని, శ్రమ చేయడానికి సిద్ధంగా ఉండి కుటుంబంలోని పెద్దవాళ్ళకు ఒక ఆర్థిక సంవత్సరంలో కనీసం వందరోజులు పని కల్పించే ధ్యేయంతో ఈ పథకం అమలు జరుగుతుంది. ప్రస్తుతం ఈ పథకం మన రాష్ట్రంలో 13 జిల్లాలలో అమలులో ఉంది.

**బి) సంపూర్ణ గ్రామీణ రోజ్‌గార్ యోజన :**

నైపుణ్యం అవసరంలేని చేతితో చేయదగు కూలిపనులు కావలసిన పేద ప్రజలకు పని కల్పించుట మరియు నాణ్యమైన సామాజిక, ఆర్థిక పరమైన ఆస్థులను కల్పించడం మరియు మౌళిక సదుపాయాల కల్పన ఉద్దేశ్యంగా ఈ పథకం రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో అమలులో ఉంది.

**2) స్వయం ఉపాధి పథకాలు :-**

**ఎ) స్వర్ణజయంతి గ్రామ స్వరోజ్‌గార్ యోజన (ఎస్.జి.ఎస్.వై) :**

గ్రామీణ పేదల శక్తి సామర్థ్యాలను దృష్టిలో ఉంచుకొని వారికి పనికివచ్చే చిన్న చిన్న పరిశ్రమలు స్థాపించడం ద్వారా అభివృద్ధికి తోడ్పడటానికి ఉద్దేశించిన పథకం.

**బి) ప్రధానమంత్రి రోజ్‌గార్ యోజన :**

నిరుద్యోగులైన యువతీ యువకులకు చిన్న చిన్న వ్యాపారాలు, చిన్న పరిశ్రమలు స్థాపించుటకు సబ్సిడీతో కూడిన ఆర్థిక సహాయం అందించుటకు ఉద్దేశించబడిన పథకం.

**సి) ఇందిర క్రాంతి పథము :**

నిరుపేదలను దారిద్ర్యం నుండి విముక్తి చేయడం, నిరుపేదలను స్వయం సహాయక గ్రూపులుగా ఏర్పాటుచేసి, వారిలో చైతన్యం కలిగించి వారు ఎన్నుకొనిన పథకాలతో ఉపాధి కల్పించి వారి సాంఘిక, ఆర్థిక పరిస్థితులను మెరుగుచేయడం కొరకు ఉద్దేశించబడిన పథకం.

**డి) రాజీవ్ యువశక్తి :**

యువతకు స్వయం ఉపాధి కల్పించడం, వారి శక్తి సామర్థ్యాలను పెంచి వారిలో సాధికారత పెంపొందించడము ఉద్దేశించబడిన పథకం.

**ఇ) గ్రామీణ జీవనోపాదుల పథకం (ఎ.పి.ఆర్.ఎల్.పి) :**

వాటర్‌షెడ్ ఆదర్శవంతమైన అమలు, త్రాగునీరు సాగునీరు సమర్థ వినియోగము, మానవ వనరులు సహజ వనరులు గుర్తించి వాటిని బలపరచే చర్యలు చేపట్టడము పథకము ఉద్దేశ్యాలు.

ఈ పథకం అమలయ్యే జిల్లాలు : 1) అనంతపురం 2) కర్నూలు 3) మహబూబ్‌నగర్ 4) నల్గొండ 5) ప్రకాశం

**3) సాంఘిక భద్రత పథకాలు :-**

**ఎ) జాతీయ వృద్ధాప్య పింఛను పథకం :**

65 సం॥లు దాటి ఏ ఆధారము లేని అతి పేదవారికి నెలకు రూ. 200 పింఛను సదుపాయం కలిగించడం.

**బి) జాతీయ ప్రసూతి ప్రయోజన పథకం :**

దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న గర్భిణీ స్త్రీలకు రూ. 500 ఆర్థిక సహాయం అందజేయడం.

**సి) బాలిక, శిశు సంరక్షణ పథకం :**

ఆడపిల్లలకు అన్ని రంగాలలో ప్రాధాన్యత ఇచ్చి సమాజంలో ఆడపిల్లల పట్ల తక్కువ భావాన్ని పొగొట్టి వారిని విద్యావంతులుగా తీర్చిదిద్దడం.

**డి) జాతీయ కుటుంబ ప్రయోజన పథకం :**

కుటుంబంలో ప్రధాన సంపాదన పరుడైన పురుషుడుగానీ, స్త్రీ గానీ ప్రమాదవశాత్తు మరణించిన యెడల రూ. 10,000 నగదు సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేయడం ఈ పథకం ముఖ్య ఉద్దేశ్యం.

**ఇ) అన్నపూర్ణ పథకం :**

65 సం॥ల వయస్సు దాటి, వృద్ధాప్య పింఛను పొందుటకు

అర్హత ఉండి పింఛను పొందలేని పెద్దలకు ఆహార భద్రత కల్పించుట.

**ఎఫ్) ఆపద్భందు పథకం :**

అల్పాదాయ కుటుంబంలోని వ్యక్తి ప్రమాదవశాత్తు మరణించిన అట్టి కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకొనుట.

**జి) రాజరాజేశ్వరీ పథకం :**

ప్రమాదాల వలన, ఆరోగ్య సమస్యల వలన మరణించిన లేదా అంగవైకల్యం కలిగిన మహిళలు భీమా సౌకర్యం పొందవచ్చు.

**హెచ్) భాగ్యశ్రీ, బాలికల సంక్షేమ భీమా పథకం :**

భీమా పథకంలో పాలసీ తీసుకున్న బాలిక తల్లి లేదా తండ్రి లేక ఇరువురూ ప్రమాదవశాత్తు చనిపోయిన లేదా బాలిక 18 సం॥లు వచ్చేలోగా చనిపోయిన బాలిక లేదా ఆమె తల్లిదండ్రులకు ఆర్థిక సహాయం అందించుట.

**4) మానవ వనరుల అభివృద్ధి పథకాలు :-**

**ఎ) సర్వశిక్షా అభియాన్ :**

ఈ పథకం ద్వారా 2010 సం॥ నాటికి 6 నుండి 14 సం॥ల వయస్సు కలిగిన బాలబాలికల అందరికీ ఉపయోగకరమైన మరియు అర్థవంతమైన విద్యాబోధన కలుగచేయుట. విద్య అందించడంలో ఆడపిల్లలు, మగపిల్లల మధ్య వివక్షత సవరించటం.

**బి) కిశోర బాలిక పథకం :**

11-17 సం॥రాల మధ్య వయస్సున్న బాలికల సామర్థ్యాలను పెంచడం, 100% ప్రాథమిక విద్య కల్పించడం, బాల్య వివాహాలను వ్యతిరేకించటం, పరిశుభ్రత, ఆరోగ్యవిద్య, శిశు అభివృద్ధి మొదలగు అంశాలపట్ల అవగాహన కల్పించడం.

**5) ఏరియా అభివృద్ధి పథకాలు :-**

**ఎ) వాటర్‌షెడ్ కార్యక్రమము :**

వర్షపు నీటి సంరక్షణ, నీటి పారుదల, పండ్ల తోటలు, పూలతోటల పెంపకం, ఇతర పంటలసాగు, పశుగ్రాసం పచ్చిక బయళ్ళ పెంపకం, చేపల ఉత్పత్తి మొదలగు కార్యక్రమాల అమలు మరియు ఉపాధి కల్పన దారిద్ర్య నిర్మూలన, సమాజ సాధికారత, మానవ వనరులు మరియు ఆర్థిక వనరుల అభివృద్ధి, సహజ వనరులను కాపాడుకోవడం.

**బి) ఇందిర ప్రభ :**

రాష్ట్రంలోని అనసైన్డ్ భూములు, గిరిజన ప్రాంతాలలో పేదల భూముల సమగ్ర అభివృద్ధి ఆధారంగా పేదఅల బ్రతుకు తెరువు అవకాశాలను పెంపొందించటం.

**6) ఇతర పథకాలు :-**

**ఇందిరమ్మ పథకం :**

రాష్ట్రమందలి గ్రామలను పట్టణాలను ఆదర్శ గ్రామాలుగా మార్చడం. గ్రామీణ ప్రాంతాలలో మరియు ఆదర్శ పట్టణ ప్రాంతాలలో సమగ్ర వినూత్న అభివృద్ధి కార్యక్రమము ఈ పథకము ప్రధాన లక్ష్యం.

మండల స్థాయిలో / మున్సిపాలిటీ స్థాయిలో సంవత్సరానికి 1/3 వంతు జనాభాకు సరిపడా గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా మరియు మున్సిపల్ వార్డులుగా తీర్చిదిద్దడం ఈ పథకం ముఖ్య ఉద్దేశ్యం.

**కార్యక్రమాలు**

**గృహ నిర్మాణాలు :-**

- రాబోవు మూడు సంవత్సరాలలో అర్హులైన వారందరికీ శాశ్వత గృహాలు.
- పూర్తిగా కానీ, పాక్షికంగా కానీ పాడైన గృహాలు కలిగిన నివాస యోగ్యంగాలేని గృహ సముదాయాలలో పాడైన గృహాలకు మరమ్మత్తులు చేయించి నివాస యోగ్యం చేయుట.
- గ్రామీణ ప్రాంతాలలో లబ్ధిదారుల కుటుంబ సంవత్సరిక గరిష్ట ఆదాయము రూ. 20,000 ఉన్నవారు అర్హులు.
- పట్టణ ప్రాంతాలలో రాజీవ్‌గృహకల్ప పథకమునకు రూ. 24,000 నుండి రూ. 36,000 వరకు సంవత్సరాదాయము ఉన్నవారు అర్హులు.

**ఇళ్ళపట్టాలు :-**

- ఇళ్ళపట్టాలను పొందుటకు గరిష్ట సంవత్సర ఆదాయం రూ. 11,000 ఉన్నవారు అర్హులు

**పారిశుద్ధ్యం :-**

- గ్రామాలలో మరియు పట్టణ ప్రాంతాలలో అన్ని ఇళ్ళలో, వ్యక్తిగత మరుగుదొడ్లు వసతి.
- దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారికి ప్రభుత్వ సహాయంతో మరుగుదొడ్ల నిర్మాణం.

- గ్రామంలో ఉన్న పాఠశాలలో, అంగన్‌వాడి కేంద్రాలలో మరుగుదొడ్లు నిర్మించి ఉపయోగించేలా చూడడం.
- పట్టణ ప్రాంతాలలో అన్ని ఇండ్ల నుండి వ్యర్థ పదార్థాల సేకరణ.

**విద్యుత్ సౌకర్యం :-**

- ప్రతి ఇంటికి విద్యుత్ సౌకర్యం కల్పించడం.
- రూ. 125 చెల్లింపుతో దారిద్ర్యరేఖకు దిగువనున్న వారందరికి విద్యుత్ కనెక్షన్ మరియు కనెక్షన్‌కు అవసరమయ్యే పరికరాలన్నీ ఉచితం.
- దారిద్ర్యరేఖకు ఎగువనున్న వారికి బోర్డులు మాత్రం ఉచితంగా ఇస్తారు.

**త్రాగునీటి సౌకర్యం :-**

- ప్రతిరోజు ఒక్కొక్కరికి 40 లీటర్ల త్రాగునీరు అందించడం.
- అన్ని గ్రామాలకు త్రాగునీటి సౌకర్యం కల్పిస్తారు.
- నీళ్ళ కనెక్షనుకు రూ. 1200 చెల్లింపు మాత్రమే.

**ప్రాథమిక విద్య :-**

- 6-10 సం॥ మధ్య వయస్సు పిల్లలందరు బడికి వెళ్లేలా చేయడము.
- ఆడపిల్లల చదువుపై ప్రత్యేక దృష్టి.
- ప్రతి 40 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడి నియామకం.
- అత్యవసరమైనచోట్ల అదనపు తరగతి గదుల నిర్మాణం.
- అన్ని పాఠశాలల్లో మంచినీరు, మురుగుదొడ్ల నిర్మాణం.

**సమగ్ర శిశు అభివృద్ధి పథకం :-**

- ప్రతి 1000 మంది జనాభాకు (గిరిజన ప్రాంతాలలో 500 మందిని) ఒక అంగన్‌వాడీ కేంద్రం తప్పనిసరిగా ఉండేటట్లు చూడడం.
- ప్రస్తుతము ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలకు పక్కా భవనాల నిర్మాణం.
- దారిద్ర్యరేఖకు దిగువనున్న గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులు 6 నెలల నుండి ఆరేళ్ళలోపు పిల్లలు మొదలైన వారికి అదనపు పోషకాహారం అందించడం.
- దారిద్ర్యరేఖకు దిగువనున్న యుక్త వయస్సున్న బాలికలకు ఫోలిక్ యాసిడ్ బిళ్ళలను అందించడం.
- 3 నుండి 7 ఏళ్ళలోపు పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్యను అందించడం.

**పింఛన్లు :-**

- 65 ఏళ్లు పైబడిన వారికి వృద్ధాప్య పింఛన్లు మంజూరీ.
- ఎటువంటి ఆధారంలేని వితంతువులకు పింఛన్లు.
- 40 శాతం వికలాంగత కలిగి 18 నుండి 65 ఏళ్ళ వికలాంగులందరికి పింఛన్ల సౌకర్యం
- 60 ఏళ్లకు పైబడి, ఎటువంటి ఆధారం లేని చేనేత కార్మికులకు పింఛన్లు.

**రహదారులు :-**

- ప్రతి పంచాయితీలోని ప్రధాన గ్రామానికి తారురోడ్ల సౌకర్యం కల్పించడం.

**గ్రామ పంచాయితీల బాధ్యతలు :-**

- గ్రామ సభలలో ప్రజలకు పథకము పట్ల అవగాహన కల్పించాలి.
- లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేయాలి.
- లబ్ధిదారులు చెల్లించవలసిన రుణాన్ని తిరిగి చెల్లించేటట్లు మరియు రుణం తిరిగి చెల్లించవలసిన ఆవశ్యకత వివరించాలి.
- ప్రజలలో పారిశుద్ధ్యం, విద్య, ఆరోగ్యం పట్ల సరైన అవగాహన కల్పించాలి.
- మరుగుదొడ్ల వినియోగం పట్ల ప్రజలను చైతన్య పరచాలి.
- త్రాగునీరు సక్రమంగా వినియోగించడము, త్రాగునీటి సౌకర్యం ప్రజలు పొందడానికి చెల్లించవలసిన రుసుము గురించి ప్రజలకు వివరించడము.
- బాలకార్మిక వ్యవస్థ నిర్మూలించేలా కృషి చేయాలి.
- పాఠశాలలో మధ్యాహ్నా భోజన సౌకర్యం వినియోగించుకునేలా ప్రజలను ప్రోత్సహించాలి.
- ప్రసవాలన్నీ తప్పనిసరిగా ఆసుపత్రిలోనే జరిగేలా ప్రజలలో అవగాహాన కలిగించాలి.
- కలుషిత నీటివల్ల వచ్చే వ్యాధులపట్ల, దోమల వల్ల వచ్చే వ్యాధులు, హెచ్.ఐ.వి./ఎయిడ్స్ పట్ల అవగాహన కల్పించాలి, ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడం.
- పింఛనుదార్ల ఎంపికలో పారదర్శకత పాటించడము.

**ఈ అభివృద్ధి పథకాలు / ప్రాజెక్టుల మరిన్ని వివరాలకు గ్రామ సర్పంచ్‌లకు అందజేసిన "గ్రామ పంచాయితీ కరదీపిక" ద్వారా తెలుసుకోవచ్చును. మరియు మండల అభివృద్ధి అధికారి నుండి కూడా వివరాలు పొందవచ్చు.** ■

# మండలాలు, జిల్లా పరిషత్‌ల ఆదాయ వ్యయాలు- 2008-09

(Rs.In Lakhs)

| Sl. No. | Disrict | No.of Mandals (Rural) | Mandal Parishad | | No.of Z.P | Zilla Parishad | |
|---|---|---|---|---|---|---|---|
| | | | Income | Expenditure | | Income | Expenditure |
| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) | (8) |
| 1. | Srikakulam | 38 | 2,854.59 | 3,229.59 | 1 | 1,640.52 | 2,239.17 |
| 2. | Vizianagaram | 34 | 1,072.52 | 1,195.74 | 1 | 6,974.19 | 5,810.84 |
| 3. | Visakhapatnam | 39 | 329.12 | 352.55 | 1 | 378.47 | 242.34 |
| 4. | East Godavari | 58 | 4,969.75 | 4,249.84 | 1 | 11,605.00 | 8,044.93 |
| 5. | West Godavari | 46 | 1,558.58 | 1,538.77 | 1 | 9,083.04 | 7,098.97 |
| 6. | Krishna | 49 | 1,597.00 | 1,927.03 | 1 | 3,935.22 | 3,716.30 |
| 7. | Guntur | 57 | 3,314.66 | 3,969.75 | 1 | 4,579.05 | 4,509.51 |
| 8. | Prakasam | 56 | 1,090.95 | 1,276.26 | 1 | 2,823.97 | 3,079.08 |
| 9. | S.P.S Nellore | 46 | 1,113.52 | 1,277.99 | 1 | 3,903.11 | 3,138.96 |
| 10. | Chittoor | 65 | 5,557.51 | 4,082.58 | 1 | 3,363.36 | 3,495.96 |
| 11. | Y.S.R | 50 | 1,443.01 | 1,151.54 | 1 | 3,528.06 | 2,506.71 |
| 12. | Anantapur | 63 | 773.42 | 884.57 | 1 | 5,610.87 | 3,742.61 |
| 13. | Kurnool | 53 | 1,136.68 | 1,026.36 | 1 | 123.58 | 65.60 |
| 14. | Mahbubnagar | 64 | 2,267.10 | 1,431.27 | 1 | 44,910.44 | 23,064.84 |
| 15. | Ranga Reddy | 33 | 4,456.29 | 5,234.48 | 1 | 9,802.48 | 3,619.96 |
| 16. | Hyderabad | 0 | 0.00 | 0.00 | 0 | 0.00 | 0.00 |
| 17. | Medak | 46 | 1,854.53 | 1,655.00 | 1 | 7,124.43 | 6,897.63 |
| 18. | Nizamabad | 36 | 1,403.93 | 1,139.60 | 1 | 1,360.13 | 781.25 |
| 19. | Adilabad | 52 | 3,929.09 | 3,008.36 | 1 | 2,968.95 | 2,940.50 |
| 20. | Karimnagar | 57 | 2,743.16 | 2,752.19 | 1 | 7,396.22 | 6,245.60 |
| 21. | Warangal | 50 | 7,189.37 | 7,869.40 | 1 | 4,519.42 | 4,175.58 |
| 22. | Khammam | 46 | 14,443.83 | 13,826.89 | 1 | 8,083.12 | 3,538.84 |
| 23. | Nalgonda | 59 | 1,768.32 | 1,793.56 | 1 | 7,485.21 | 3,243.47 |
| ANDHRA PRADESH | | 1,097 | 66,866.93 | 64,872.32 | 22 | 1,51,198.84 | 1,02,198.65 |

**Source:** Directorate of State Audit, Andhra Pradesh, Hyderabad.

# గ్రామ పంచాయతీల ఆదాయ వ్యయాలు- 2008-09

( Rs.In Lakhs)

| Sl.No | Disrict | No.of Gram Panchayaths* | Gram Panchayaths | |
|---|---|---|---|---|
| | | | Income | Expenditure |
| (1) | (2) | (3) | (4) | (5) |
| 1. | Srikakulam | 1,101 | 3,237.05 | 2,472.64 |
| 2. | Vizianagaram | 928 | 3,851.71 | 2,815.11 |
| 3. | Visakhapatnam | 944 | 469.04 | 410.19 |
| 4. | East Godavari | 1,012 | 6,242.86 | 4,798.51 |
| 5. | West Godavari | 885 | 7,376.03 | 6,335.47 |
| 6. | Krishna | 973 | 6,654.19 | 5,783.45 |
| 7. | Guntur | 1,022 | 5,835.70 | 4,648.33 |
| 8. | Prakasam | 1,043 | 4,732.29 | 4,313.17 |
| 9. | S.P.S Nellore | 961 | 1,975.73 | 2,116.62 |
| 10. | Chittoor | 1,145 | 3,388.72 | 2,509.64 |
| 11. | Y.S.R | 804 | 2,927.59 | 1,982.02 |
| 12. | Anantapur | 1,001 | 2,519.61 | 2,440.38 |
| 13. | Kurnool | 898 | 3,002.11 | 2,938.28 |
| 14. | Mahbubnagar | 1,069 | 3,696.48 | 3,086.19 |
| 15. | Ranga Reddy | 642 | 10,412.85 | 12,850.65 |
| 16. | Hyderabad | 0 | 0.00 | 0.00 |
| 17. | Medak | 1,059 | 4,712.41 | 4,497.22 |
| 18. | Nizamabad | 716 | 2,974.72 | 1,372.00 |
| 19. | Adilabad | 866 | 1,314.76 | 1,222.24 |
| 20. | Karimnagar | 1,194 | 4,305.90 | 3,871.56 |
| 21. | Warangal | 1,014 | 4,851.55 | 4,406.58 |
| 22. | Khammam | 770 | 10,784.06 | 9,037.68 |
| 23. | Nalgonda | 1,160 | 4,260.77 | 4,070.98 |
| ANDHRA PRADESH | | 21,207 | 99,526.13 | 87,978.91 |

* As per Audit

Source: Directorate of State Audit, Andhra Pradesh, Hyderabad.

# పంచాయితీలు - పదవుల రిజర్వేషన్లు

**1. జిల్లా పరిషత్తులు :** వీటి రిజర్వేషన్ల ప్రక్రియను పంచాయితీరాజ్ కమీషనర్ నిర్వహిస్తారు. ముందుగా షెడ్యూలు తెగలకు జిల్లా పరిషత్‌లలో 8.54 శాతం (జనాభా ప్రాతిపదికగా) ఛైర్‌పర్సన్ల పదవులను కేటాయించి అత్యధిక యస్.టి. జనాభా గల జిల్లా పరిషత్‌లను వారికి రిజర్వు చేస్తారు.

ఆ తర్వాత షెడ్యూలు కులాలకు జనాభా ప్రాతిపదికన 18.46 పదవులను కేటాయించి అత్యధిక యస్.సి జనాభా గల జిల్లా పరిషత్‌లను వారికి కేటాయిస్తారు. ఆ తర్వాత వెనుకబడిన తరగతులకు (బి.సిలకు) రాష్ట్రంలో మొత్తం బి.సి ఓటర్లలో నిష్పత్తి ప్రకారం అత్యధికంగా వున్న జిల్లా పరిషత్‌లను వారికి కేటాయిస్తారు. ఈ అన్ని తరగతులలో సగం స్థానాలను మహిళలకు కేటాయిస్తారు.

మిగిలిన స్థానాలను జనరల్ స్థానాలుగా ప్రకటించి అందులో సగం మహిళలకు కేటాయిస్తారు.

**2. సర్పంచులు :** సర్పంచి పదవులకు రిజర్వేషన్ల సంఖ్యను పంచాయితీరాజ్ కమీషనర్ జనాభా ప్రాతిపదికన యస్.సి., యస్.టి., లకు బి.సిలకు కోటా ప్రకారం 34 శాతం స్థానాలను కేటాయిస్తారు.

– జనాభా ప్రాతిపదికగా జిల్లాలో యస్.సి., యస్.టి లకు, కోటా ఆధారంగా బి.సిలకు కేటాయించిన సర్పంచి పదవుల సంఖ్యను ఆయా జిల్లా కలెక్టర్లకు తెలియజేస్తారు.

జిల్లా కలెక్టర్లు ఆ జిల్లాల్లో వివిధ మండలాలలో వున్న యస్.సి., యస్.టి., బి.సి, జనాభా ఆధారంగా రెవిన్యూ డివిజన్లవారీగా మదింపుచేసి ఆర్.డి.ఒ.లకు తెలియజేస్తారు.

ఆర్.డి.వోలు తమ పరిధిలో వున్న మండలాలలో జనాభా ప్రాతిపదికన ముందుగా యస్.టి. రిజర్వేషన్లు, మిగిలిన వాటిలో యస్.సి. రిజర్వేషన్లు నిర్ణయిస్తారు. ఆ తర్వాత బి.సి. జనాభా ఆధారంగా రిజర్వేషన్లు నిర్ణయిస్తారు. అందులో సగం మహిళలకు కేటాయిస్తారు. మిగిలిన స్థానాలు జనరల్ స్థానాలుగా ప్రకటించి అందులో సగం జనరల్ మహిళలకు ప్రకటిస్తారు.

- ★ షెడ్యూలు ఏరియాలో మొత్తం సర్పంచి పదవుల్ని యస్.టిలకే కేటాయించాలి.
- ★ ఆ తర్వాత యస్.టి., యస్.టి. బి.సి., జనాభా ఆధారంగా అత్యధిక జనాభాతో ప్రారంభించి వరుస క్రమంలో కేటాయిస్తారు.
- ★ ముందుగా యస్.టి లకు కేటాయించి తర్వాత యస్.సి లకు ఆ తర్వాత బి.సిలకు కేటాయింపులు చేస్తారు.

**3. మండలాధ్యక్షులు :** ఈ పదవులకు కూడా జనాభా ప్రాతిపదికన యస్.సి. యస్.టిలకు పంచాయితీ రాజ్ కమీషనర్ నిర్ణయించి జిల్లా కలెక్టర్లకు తెలియజేస్తారు. బి.సిలకు మండలాధ్యక్ష పదవుల సంఖ్యను 34 శాతం కోటా ప్రకారం నిర్ణయించి వివిధ జిల్లాలలో బి.సి. జనాభా శాతం ఆధారంగా సంఖ్యను జిల్లా కలెక్టర్లకు తెలియజేస్తారు.

జిల్లా కలెక్టర్‌కు జిల్లాలో మండల పరిషత్ అధ్యక్షుల రిజర్వేషన్లను నిర్ధారిస్తారు.

యం.పి.టి.సి ల రిజర్వేషన్ల సంఖ్యను జిల్లా కలెక్టర్లు ఆర్‌డిఓలకు తెలియజేస్తారు. ఆర్.డి.ఓలు ఈ రిజర్వేషన్లను ఖరారు చేస్తారు. (సర్పంచిలకు పాటించిన పద్ధతిలో)

**4. జడ్.పి.టి.సి. రిజర్వేషన్లు :** కమిషనర్ పంచాయితీరాజ్ రాష్ట్రంలో జనాభా ప్రాతిపదికన ఈ రిజర్వేషన్లు పూర్తిచేసి జిల్లా కలెక్టర్లకు వివిధ తరగతుల రిజర్వేషన్ల సంఖ్యను తెలియజేస్తారు. దాని ఆధారంగా జిల్లా కలెక్టర్ ఈ రిజర్వేషన్లను ఖరారు చేస్తారు.

**5. పంచాయతీవార్డులు :** గ్రామ పంచాయతీవార్డుల రిజర్వేషన్లను ఆర్‌డివో నిర్ణయించిన సంఖ్య ఆధారంగా మండల ప్రజా పరిషత్ అధికారి నిర్ణయిస్తారు. ■

## పంచాయితీ ఎన్నికలు : తెలుసుకోదగిన కొన్ని అంశాలు

1. శాసనసభ నియోజక వర్గ ఓటర్ల జాబితానే పంచాయితీ ఎన్నికల ఓటర్ల జాబితాగా ఉపయోగిస్తారు. మీ పేరు లేకపోయినా, తప్పుగా నమోదు అయినా తగిన నివాస ఆధారాలతో సంబంధిత శాసనసభ నియోజకవర్గ ఓటర్ల నమోదు అధికారికి ఇప్పుడే దరఖాస్తు చేయండి. ఈ అధికారి ఇచ్చే ఉత్తర్వుల మేరకు జిల్లా పంచాయితీ అధికారి పంచాయితీ ఓటర్ల జాబితాలో మీపేరు నమోదు చేస్తారు. శాసనసభ నియోజకవర్గ జాబితాలో మీపేరు ఉన్నప్పటికీ పంచాయితీ ఓటర్ల జాబితాలో లేకపోతే శాసనసభ నియోజక వర్గ జాబితాలో మీ పేరు వున్న పార్టు నెంబరు సీరియల్ నెంబరు, వివరాలతో జిల్లా పంచాయితీ అధికారికి దరఖాస్తు చేసుకుని మీ పేరు నమోదు అయ్యేలా చూసుకోవాలి.

2. గ్రామ పంచాయితీ సర్పంచిగా, వార్డు మెంబర్లుగా పోటీ చేసేవారు ఆ గ్రామ పంచాయితీలో ఓటరు అయి వుండాలి. అలాగే మండల పరిషత్ సభ్యులుగా (యం.పి.టి.సి) పోటీ చేసేవారు ఆ మండల పరిషత్ పరిధిలోని ఏదైనా ఒక పంచాయితీ లో ఓటరు అయివుండాలి. జిల్లా పరిషత్ సభ్యులుగా పోటీ చేసేవారు ఆ జిల్లా పరిషత్ పరిధిలోని ఏదైనా పంచాయితీలో ఓటరు అయివుండాలి.

3. మీరు పంచాయితీ సర్పంచిగా పోటీకి నామినేషన్ వేయాలంటే మిమ్మల్ని ప్రతిపాదించే వ్యక్తి ఆ పంచాయితీలో ఓటరై వుండాలి. అలాగే వార్డు సభ్యులుగా నామినేషన్ వేయాలంటే మిమ్మల్ని ప్రతిపాదించేవారు విధిగా ఆ వార్డులో ఓటరు అయి వుండాలి. ఇదే నియమం యం.పి.టి.సి., జడ్.పి.టి.సి.కి ప్రతిపాదించే వారికీ వర్తిస్తుంది. అలా కాకపోతే మీ నామినేషన్ తిరస్కరించబడుతుంది.

4. నామినేషన్ పత్రం పూర్తి చేసి మీరుగాని, మీ ప్రతిపాదకుడు కాని సంబంధిత ఎన్నికల అధికారికి సమర్పించవచ్చు. నిర్ధేశించిన గడువులోగా ఇవ్వాలి. మీరు పోటీ చేయడానికి అంగీకరించే ధృవపత్రం, డిపాజిట్ సొమ్ము చెల్లించాలి. రిజర్వేషన్ స్థానంలో పోటీచేస్తే కుల ధృవీకరణ పత్రం జత పర్చాలి. ఒకే స్థానానికి ఒకటికి మించి మూడు నాలుగు నామినేషన్ ఫారాలు వేర్వేరు ప్రతిపాదకులతో దాఖలు చేయవచ్చు.

గ్రామంలో మీరు ఎన్ని వార్డుల నుండైనా నామినేషన్లు దాఖలు చెయ్యవచ్చు. గాని నామినేషన్ల ఉపసంహరణ గడువులోగా ఒక వార్డులో నామినేషన్ మాత్రము వుంచి మిగిలిన వాటిని ఉపసంహరించుకోవాలి. లేకపోతే అన్ని నామినేషన్లు రద్దు అవుతాయి. జాగ్రత్తగా వుండాలి.

5. నామినేషన్ల పరిశీలనకు నిర్దేశించిన సమయంలో మీరు విధిగా హాజరుకావాలి. మీ నామినేషన్ పై వచ్చే అభ్యంతరాలను నివృత్తి చేయడానికి తగిన ఆధారాలతో వెళ్ళండి. ఒకవేళ అక్కడ అనుకోని అభ్యంతరం వస్తే తగిన రుజువుల కోసం ఒక రోజు గడువు కోరి తీసుకోవాలి. ఇచ్చిన గడువులోగా రుజువులు సమర్పించాలి.

6. మీ తరపున ఎన్నికల వ్యవహారాలను నిర్వహించడానికి ఒక ఎన్నికల ఏజెంటును నామినేషన్ ఖరారు కాగానే నియమించుకొనవచ్చును.

పోలింగ్ రోజున ప్రతీబూత్‌లో మీ తరపున వ్యవహంచడానికి ప్రతీపోలింగ్ కేంద్రంలో ఒక ఏజంటును, ఒక రిలీఫ్ ఏజంటును నియమించు కోవచ్చును.

కౌంటింగ్ సమయంలో కౌంటింగ్ ఏజంట్లను నియమించుకోవచ్చును. సంబంధిత అధికారులతో మాట్లాడి తగిన ఫారాలు తీసుకుని ఈ నియామకాలు చేసుకోవాలి.

7. పోలింగ్ ఏజంట్లకి, కౌంటింగ్ ఏజంట్ల కి వారు చేయవలసిన విధులపై అవగాహన కల్పించాలి. టెండర్ ఓటు గురించి వివరించాలి.

నామినేషన్ ఖరారు అయిన తర్వాత సంబంధిత ఎన్నికల అధికారి నుండి ఎన్నికల నియమావళి, అభ్యర్థుల కోసం రూపొందించిన హేండ్‌బుక్‌లను తీసుకోవాలి. అవి మీరు చెయాల్సిన పనులకు ఉపయోగపడతాయి.

8. ఎన్నికల ఖర్చును ఎప్పటికప్పుడు నమోదు చేయించండి. ఓచర్లను భద్రపరచండి. గరిష్ట పరిమితికి లోబడి ఖర్చు

జరిగేలా జాగ్రత్తలు తీసుకోండి. ఎన్నికలు అయిన తర్వాత ఈ జమాఖర్చుల పట్టికను తయారుచేసి నిర్ణీతఫారంలో పూర్తి చేసి గడువులోగా సంబంధిత అధికారులకు ఇచ్చి రశీదు పొందండి. గడువులోగా ఎన్నికల ఖర్చు వివరాలు ఇవ్వకపోతే తర్వాతి ఎన్నికలో పాల్గనడానికి అనర్హులవుతారు

**పంచాయితీ ఎన్నికలు - పార్టీలు, అభ్యర్థులు చెయ్యకూడని కొన్ని పనులు**

1. ఓట్ల కోసం మతానికి, కులానికి విజ్ఞప్తులు చెయ్యకూడదు. దేవాలయాలను, మశీదులను, చర్చిలను, ఇతర ప్రార్థనాలయాలను ఎన్నికల ప్రచారానికి వినియోగించ కూడదు. కుల,మత వైషమ్యాలు పెంచే కార్యకలాపాలు చెయ్యకూడదు.
2. పార్టీలమీద విమర్శలు విధానాలకీ, కార్యక్రమాలకి పరిమితం కావాలి. వ్యక్తులపై నిరాదారమైన నిందారోపణలు చెయ్యకూడదు.
3. కరపత్రాలు, పోస్టర్లు, ప్రకటనలు వగైరాలు ఏవైనా ప్రెస్‌పేరు, ప్రచురణకర్త పేరు లేకుండా ప్రచురించ కూడదు.
4. ఇతరులు నిర్వహించే ఎన్నికల మీటింగులను భగ్నం చెయ్యకూడదు.
5. ఉదయం 7 నుండి రాత్రి 10 గంటలలోపు మాత్రమే ప్రచారానికి ముందస్తు అనుమతి తీసుకుని మైకును వినియోగించాలి. ప్రకటనలు ప్రసంగాలకు, సభలకు మాత్రమే వినియోగించాలి. పాటలు, మ్యూజిక్‌లకు వినియోగించకూడదు.
6. పంచాయితీ ఎన్నికలలో పోలింగ్ ముగిసే సమయానికి 48 గంటల ముందు ప్రచారాన్ని నిలిపివేయాలి. తర్వాత ఎలాంటి మీటింగులు, ప్రదర్శనలు జరపకూడదు.
7. ఓటర్లకు డబ్బు పంచడం, ప్రలోభాలు పెట్టడం చెయ్యకూడదు. ఓటర్లు పోలింగ్ స్టేషన్‌కు రావడానికి పోవడానికి ఎలాంటి ప్రయాణ సౌకర్యాలు కల్పించకూడదు.
8. పోలింగ్ నాడు పోలింగ్ స్టేషన్‌కు 100 మీటర్ల లోపల ఎలాంటి ప్రచారం చెయ్యకూడదు.
9. దొంగ ఓట్లు వెయ్యడం, వేయించడం చెయ్యకూడదు.
10. ఇతరులు పెట్టుకున్న జెండాలు, పోస్టర్లను తొలగించకూడదు.
11. ప్రభుత్వ, ప్రయివేటు స్థలాలలో, గోడలపైనా తగిన అధికారి నుండి, లేదా యజమాని నుండి అనుమతి లేకుండా పోస్టర్లు వేయకూడదు.

**పంచాయితీ ఎన్నికల ఖర్చు - ఎన్నికల కమిషన్ విధించిన గరిష్ట పరిమితి**

| | |
|---|---|
| జిల్లా పరిషత్ సభ్యులకు | రూ॥ 1,00,000 |
| మండల పరిషత్ సభ్యులకు | రూ॥ 50,000 |
| సర్పంచి (నోటిఫైడ్ పంచాయితీలకు) | రూ॥ 40,000 |
| వార్డు సభ్యులు (నోటిఫైడ్ పంచాయితీలకు) | రూ॥ 5,000 |
| సర్పంచి (నాన్-నోటిఫైడ్ పంచాయితీలు) | రూ॥ 20,000 |
| వార్డు సభ్యులు (నాన్-నోటిఫైడ్ పంచాయితీలు) | రూ॥ 3,000 |

**గ్రామాల జనాభా - పంచాయితీ సభ్యుల సంఖ్య (సర్పంచితో సహా)**

| గ్రామ జనాభా | మొత్తం సభ్యుల సంఖ్య |
|---|---|
| 300 జనాభా వరకు | 5 |
| 300 జనాభా పైన 500 లోపు | 7 |
| 500 జనాభాపైన 1500 లోపు | 9 |
| 1500 జనాభాపైన 3000 లోపు | 11 |
| 3000 జనాభాపైన 5000లోపు | 13 |
| 5000 జనాభాపైన 10,000 లోపు | 15 |
| 10,000 జనాభా పైన 15,000 లోపు | 17 |
| 15,000 జనాభా పైన | 19-21 మధ్య |

# ప్రజారోగ్యంపై నిర్లక్ష్యం తగదు



## చిలకలూరిపేట

ప్రజలు పచ్చకామెర్లు వంటి ప్రాణాంతక వ్యాధులతో బాధపడుతుంటే అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం శోచనీయమని లోక్‌సత్తా పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు మాదాసు భానుప్రసాద్ విమర్శించారు. పట్టణంలోని 22వ వార్డు వడ్డెరపాలెంలో పార్టీ నాయకులు పర్యటించారు. ఈ సందర్భంగా దాదాపు 40 మంది వరకు పచ్చకామెర్ల వ్యాధి సోకిన వారు మణికట్టుపై కాల్పించుకుని ఉండటం గమనించి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. కొన్ని రోజులుగా కుళాయిల నుంచి నీరు పచ్చగా వస్తున్నాయని స్థానికులు తెలిపారు. మున్సిపల్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవటం లేదని ఆరోపించారు. భానుప్రసాద్ మాట్లాడుతూ కలుషితనీరు, ఆహారం తీసుకోవటంతో వ్యాధులు ప్రబలే అవకాశం ఉంటుందని, ఈ విషయమై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అధికారులు ఇక్కడ వైద్య శిబిరం ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి గోపినాయక్‌కు ఫోన్‌చేసి పరిస్థితి వివరించారు. కార్యక్రమంలో లోక్‌సత్తా నాయకులు మురికిపూడి ప్రసాద్, తోట లక్ష్మణ్, పోతురాజు, లక్ష్మణ్‌సింగ్, రాము తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలు పట్టని పాలకులు



## విజయనగరం

మంచి పాలన కోరుకునే ప్రజలకు లోక్‌సత్తా పార్టీ మార్గమని, ఇందుకోసం లోక్‌సత్తాకి మద్దతు పలకాలని ఆ పార్టీ కార్యదర్శి భీశెట్టి బాబ్జి పిలుపునిచ్చారు. ఆ పార్టీ ఆధ్వర్యంలో 24వ వార్డు రైల్వేస్టేషన్ ప్రాంతంలో ప్రజాచైతన్య యాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా బాబ్జి మాట్లాడుతూ ప్రభుత్వం పాలనలో వైఫల్యం చెందడం వల్ల పట్టణ ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పట్టణ వాసులు అస్తవ్యస్త రోడ్లు, మంచినీటి కొరత, దోమల బెడద, పారిశుద్ధ్యం తదితర పలు సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నా పాలకులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. పాలకుల వైఫల్యాన్ని గుర్తించి సుపరిపాలన అందించగలిగే లోక్‌సత్తా పార్టీకి వచ్చే పురపాల ఎన్నికల్లో మద్ధతు పలకాలని కోరారు. పార్టీ జిల్లా కార్యదర్శి కె.దయానంద శర్మ మాట్లాడుతూ లోక్‌సత్తా పార్టీకి గతంకంటే ప్రజామద్ధతు పెరిగిందని, యువత పెద్ద ఎత్తున లోక్‌సత్తాలో చేరేందుకు ఆసక్తి కనబరుస్తున్నారని అన్నారు. జిల్లా యువసత్తా అధ్యక్షుడు పాండ్రంకి వెంకటరమణ, అదపాక రామ్మూర్తి, కొండ్రు ఎల్లారావు, బుంగ రామదాసు, పావాడ నర్సింగరావు, దుక్కరాజు, రామవరపు పైడిరాజు, దుప్పాడ పైడిరాజు పాల్గొన్నారు.

# బోరబండ బస్టాండ్‌లో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలి



బోరబండ

బోరబండ బస్టాండ్‌లో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని కోరుతూ లోక్‌సత్తా జూబ్లీహిల్స్ అసెంబ్లీ అధ్యక్షుడు సాంబిరెడ్డి ఆధ్వర్యంలో జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ రోనాల్డ్ రాస్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సాంబిరెడ్డి మాట్లాడుతూ గంటకు ఆరువందల వాహనాలు బస్టాపులోంచి వెళుతున్నాయని, దీనివల్ల పలు సమస్యలు ఉత్పన్నమవుతున్నాయన్నారు. దీనిపై దృష్టి సారించి సమస్యను పరిష్కరించాలని ఆయన కోరారు. బోరబండ బస్టాపును అల్లాపూర్ సర్వే నంబరు 18లోకి గానీ, బోరబండ రైల్వేస్టేషన్ దగ్గర లేదా మరో ప్రాంతానికి తరలించాలని వారు కోరారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ 28వ తేదీన బోరబండ బస్టాపు ప్రాంతాన్ని సంబంధిత అధికారులతో కలిసి పర్యటించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారని సాంబిరెడ్డి తెలిపారు. జోనల్ కమిషనర్‌ను కలిసిన వారిలో లోక్‌సత్తా నాయకులు అన్నపూర్ణ, శ్రీధర్, సుబ్రమణ్యం, మహేశ్వర్, పవన్ ఉన్నారు.

# యువత అన్ని రంగాల్లో రాణించాలి



మేడ్చల్

యువత అన్ని రంగాల్లో రాణించి దేశాభివృద్ధికి కృషి చేయాలని ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ మండల అధ్యక్షుడు హరికిషన్ అన్నారు. లోక్‌సత్తా పార్టీ యువజన విభాగం (యువసత్తా) ఆధ్వర్యంలో మేడ్చల్ పట్టణంలోని లక్ష్మమ్మ స్మారక విద్యాలయంలో యువత సమస్యలపై రౌండ్‌టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన ఆ సందర్భంగా మాట్లాడుతూ... నేటి యువత విదేశీ పోకడలకు అలవాటు పడి జీవితాన్ని వృథా చేసుకుంటున్నారన్నారు. జీవితం ఎంతో విలువైందని, సమయాన్ని వృథా చేసుకోవద్దన్నారు. యువత రాజకీయ, సామాజిక, ఆర్థికంగా ఎదిగి దేశసేవ చేయాలని సూచించారు. కార్యక్రమంలో లోక్‌సత్తా నియోజకవర్గ నాయకులు శివకుమార్, యువసత్తా నియోజకవర్గ అధ్యక్షుడు వినోద్‌రెడ్డి, నాయకులు తరుణ్, పృథ్వి, రిషి, రవితేజ, అజీజ్, సమీద్, శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు గుర్తింపు కార్డులివ్వాలి

ఓటరు గుర్తింపు కార్డులు త్వరగా ఇవ్వాలని కోరుతూ యువసత్తా నాయకులు మేడ్చల్ తహసీల్దార్ భపాల్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యువసత్తా నాయకులు కరుణాకర్, శేఖర్, తరుణ్, ప్రశాంత్, ఎలేందర్ పాల్గొన్నారు.

# లోక్‌సత్తా పార్టీలో పలువురి చేరిక



## నాగోలు

లోక్‌సత్తా పార్టీ ఎల్‌బినగర్ నియోజకవర్గ నాయకులు దుబ్బాక ప్రదీప్‌రెడ్డి ఆధ్వర్యంలో పలువురు యువకులు పార్టీలో చేరారు. కొత్తపేటలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో లోక్‌సత్తా పార్టీ గ్రేటర్ అధ్యక్షులు దోసపాటి రాము, నియోజకవర్గ అధ్యక్షులు జన్నేపల్లి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో యువకులను పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా దోసపాటి రాము మాట్లాడుతూ లోక్‌సత్తా పార్టీలో ఇటీవల జరిగిన సంస్థాగత ఎన్నికల్లో సాధారణ కార్యకర్తలు కూడా జిల్లా అధ్యక్షులుగా, రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నిక కావటం, యువతకు, కులమత ప్రాంతాలకు అతీతంగా అందరికీ ఎదిగే అవకాశాలు ఇచ్చే పార్టీగా నిరూపితమైందన్నారు. అందుకే పెద్దఎత్తున లోక్‌సత్తా పార్టీలోకి యువత ఆకర్షితులవుతున్నారన్నారు. కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం అధ్యక్షులు సోల్కర్‌రెడ్డి, వికాస్, తిరుమల్, గణపతి, ముత్తు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థలకు నిధులు పెంచాలి

## రాయదుర్గం

స్థానిక శాంతినగర్‌లోని బైలాంజనేయస్వామి దేవాలయం వద్ద పీపుల్స్ ఫర్ లోక్‌సత్తా ప్రతినిధి ప్రకాశ్ కపిల ఆధ్వర్యంలో సురాజ్య జన చైతన్య సభ నిర్వహించారు. లోక్‌సత్తాపార్టీ మండల ఇన్‌ఛార్జి బాబు, అబ్దుల్లా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రకాశ్ కపిల మాట్లాడుతూ పీపుల్స్ ఫర్ లోక్‌సత్తా అవినీతి అంతానికి బలమైన స్వతంత్ర్య ప్రతిపత్తి గల లోకాయుక్త పౌరహక్కు, పౌర సేవల హక్కు చట్టం రూపొందించిందన్నారు. ప్రభుత్వం మున్సిపాలిటీలు, పంచాయతీలకు రాష్ట్ర బడ్జెట్ నుంచి 10 శాతం నిధులు కేటాయించాలన్నారు. లోక్‌సత్తా పార్టీ సభ్యత్వ నమోదు జెండా ఆవిష్కరణ సభలు నిర్వహించి ఇంటింటికీ పార్టీ ప్రచారం సాగిస్తామన్నారు. కార్యక్రమంలో లోక్‌సత్తా పార్టీ నాయకులు హనుమంతు, వెంకటేశులు, శీనప్ప స్థానికులు హాజరయ్యారు.



హైదరాబాద్ (కొత్తపేట) లో ప్రజాస్వామ్య శిక్షణా కేంద్రంలో జరిగిన జిల్లాస్థాయి నాయకత్వ శిక్షణ కార్యక్రమాలు



RNI.Reg. No. APTEL/2010/32219 Postal Reg. No. HD/1126/2013-15



కూకట్‌పల్లి నియోజకవర్గంలో ఆంధ్రప్రదేశ్ ఎస్.సి-ఎస్.టి ఉప ప్రణాళికా చట్టంపై
అవగాహన సదస్సులో డా॥ జయప్రకాష్ నారాయణ్

To,

Book-Post
PRINTED MATTER

If not delivered please return to:

8-2-674B/2/9, Plot No. 93
Happy valley, Road No. 13A
Banjara Hills, Hyderabad - 500 034

Edited, Printed & Published at Hyderabad by Dr. Jayaprakash Narayan, Flat No. B. 504, Pasha Court, Somajiguda, Hyderabad - 500 082, Printed at Kala Jyothi Process Pvt., Ltd., 1-1-60/5, RTC"X" Roads, Hyderabad